నవతెలంగాణ
మెదక్
శనివారం | 11 మే 2024 | www.navatelangana.com

వచ్చేనెల 15 వరకు ఉచిత అంబలి కేంద్రం

నవతెలంగాణ-వట్‌పల్లి



సంగారెడ్డి కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహి స్తున్న చంటి ప్రభు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత ఏప్రిల్‌లో మండల కేంద్రమైన వట్‌పల్లిలో తన సొంత ఖర్చుతో ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభి ంచిన విషయం విధితమే. అయితే ఈ కేంద్రాన్ని గ్రామస్తులైన ఈశ్వరప్ప, మల్లికాం ర్జున్‌తో చంటిప్రభు శుక్రవారం పరిశీలించా రు. కాగా ఈ అంబలి కేంద్రానికి మంచి స్పందన రావడం.. చాలా మంది అక్కడికి వచ్చి దాహార్తిని తీర్చుకుంటున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో అంబలి కేంద్రాన్ని వచ్చేనెల 15వరకు కొన సాగించాలని చంటి ప్రభు నిర్ణయించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఝరాసంగంలో మోస్తారు వర్షం

నవతెలంగాణ-ఝరాసంగం





ఉక్కపోత నుంచి ఉపశమనం పొందడానికి వేచి చూస్తున్న ప్రజలకు ఓ మోస్తారు వర్షాలు పలకరించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం మోస్తారు వర్షం కురిసింది. కొన్ని రోజులుగా వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయ భూముల్లో తేమశాతం తగ్గిపోవడంతో మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఈ వర్షాలు పంటలకు మేలు చేస్తాయని రైతులు చర్చించుకుంటున్నారు. మరోపక్క బలమైన ఈదురుగాలులతో వర్షాలు కురవడంతో మామిడి కూరగాయ పంటలకు నష్టం వాటిల్లింది. ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు కాసింత ఉపశమనం కలిగింది.



కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట

జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌కు మద్దతుగా శుక్రవారం జోగిపేట పట్టణంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాయిలు, డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ లు పాల్గొన్నారు.



ఆర్కిటెక్చర్ చివరి ఏడాది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (రెండో బ్యాచ్) చివరి ఏడాది విద్యార్థులకు శుక్రవారం హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గడచిన ఐదేళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడంతో పాటు, ఇతరులతో కలిసి గడిపిన మధుర స్మృతులను మననం చేసుకునేందుకు తోడ్ప డింది. అంతేగాక, పట్టభద్రులైన వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాభినందలతో పాటు నుంచి నిపుణులుగా రాణించాలనే ఆకాంక్షలకు శ్రీకారం చుట్టేలా సాగింది.వీడ్కోలు వేడుక అసాంతం భావోద్వేగం, గర్వాల సమ్మేళనంగా కొనసాగింది. సీనియర్లు తమ అనుభవాలను, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో వారి సమయం, కొన్ని చమత్కారమైన సంఘటనలను పంచుకున్నారు. తమ ఆర్కిటెక్చర్ కమ్యూనిటీతో 2024 బ్యాచ్ గ్రాడ్యుయేట్ లు అనుభవాలను పంచుకోవడానికి అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేయడంతో ఈ వీడ్కోలు కార్యక్రమం ముగిసింది.

హోరెత్తిన.. ప్రచారాలు

- నేడు సాయంత్రం 6 గంటల తర్వాత బంద్
- మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో ఉద్దండుల ప్రచార జోరు
- ప్రధాని మోడీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగాలు
- 48 గంటలు సైలెన్స్ పిరియడ్స్‌గా ఈసీ అమలు
- ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్
- ఒపినీయన్‌పోల్, ఎగ్జిట్‌పోల్స్, బల్క్ మెసేజ్‌ల నిషేదం
- మద్యం దుకాణాలు బంద్.. బయటి వ్యక్తులు ఉండొద్దు
- ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు : క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి





హోరెత్తిన ప్రచారాలకు బ్రేక్ పడనుంది. 50 రోజులకు పైగా సాగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలు శనివారం సాయంత్రం 6 గంటలకు ముగియనున్నాయి. పోలింగ్‌కు ముందు 48 గంటల సైలిన్స్ పీరియడ్స్‌గా ఈసీ ప్రకటించిన విషయం విధితమే. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆయా పార్టీల అభ్యర్థులు నువ్వానేనా అన్నట్లుగా పోటీ పడి ప్రచారాన్ని సాగించారు. పార్టీ తరపున ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇతర రాష్ట్రాల సీఎంలు, కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ లాంటి ఉద్దండ నాయకులు ఎన్నికల ప్రచారంలో సుడిగాలి పర్యటనలు చేశారు. వినూత్న పద్దతుల్లో హోరెత్తిన ప్రచార సరళికి సమయం ముగియడంతో ఇక తాయిలాల పంపకాలపై దృష్టి పెట్టనున్నారు. 48 గంటల సైసెన్స్ పీరియడ్‌లో బల్క్ మెసేజ్‌లు, ఎగ్జిట్‌పోల్స్, ఒపీనియన్ పోల్స్ పూర్తిగా నిషేదించబడింది. పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటది. మద్యం దుకాణాలు బంద్‌కానున్నాయి. ప్రచారాల కోసం వచ్చిన బయటి వ్యక్తులు సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలి. పంక్షన్‌హాల్స్, హోటల్స్, లాడ్జ్‌లు, ఫామ్స్‌హౌస్ ఇతర సముదాయాల్ని ఖాళీ చేయాలి.

హోరెత్తిన ఉద్దండుల ప్రచారాలు..



పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ మార్చి 16న, ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ అయ్యింది. ప్రచారానికి 54 రోజుల సమయం దొరకడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్య ర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు. సమావేశాలు, సమ్మేళ నాలు, కార్నర్ సభలు, రోడ్‌షోలు, బహిరంగ సభలకు భారీ జనసమీకరణ చేసి బల ప్రదర్శన చేశారు. పార్టీ తరపున కేంద్ర, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొనడంతో ప్రచారాలు ఊపుగా సాగాయి. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపు కోసం వినూత్న పద్దతుల్లో ప్రజల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. మెదక్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఇంచార్జీగా వ్యవహరించారు. సీఎం రేవంత్‌రెడ్డి మెదక్, సిద్దిపేట, నర్సాపూర్ సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ సైతం నర్సాపూర్‌లో జరిగిన భారీ సభలో పాల్గొని జోష్ పెంచారు. జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షేట్కర్ గెలుపు కోసం పెద్దశంకరంపేటలో భారీ సభ నిర్వహించగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం సీపీఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి భారీ సభ నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం సంగారెడ్డి, నర్సాపూర్‌లో నిర్వహించిన సభల్లో మాజీ సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అంతా తానై ప్రచా రాన్ని సాగిస్తు న్నారు. ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ గెలుపు కోసం సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, పోచారం శ్రీనివాసరెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి తరపున కేంద్ర హోంమంత్రి అమి త్‌షా, గోవా సీఎం, ప్రధాని మోడీ సైతం ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. జహీరాబాద్ అభ్యర్థి బీబీపాటిల్ గెలుపు కోసం అల్లాదుర్గంలో జరిగిన సభకు ప్రధాని మోడీ హాజరయ్యారు. మూడు పార్టీల తరపున ప్రచార జాతాలు, ఊరేగింపులు, మైక్ ప్రచారాలు, సోషల్‌మీడియా, టీవీ, పత్రికల్లో ప్రకటనల రూపంలో ప్రచారం సాగించారు. శనివారం సాయంత్రం 6 గంటలతో వీటికి తెరపడనుంది.

48 గంటలు అంతా సైలెన్స్..

మే 13న జరిగే పోలింగ్‌కు ముందు 48 గంటల పాటు అంతా సైలెన్స్ పీరియడే కానుంది. శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత నో సౌండ్ అంతా సైలెన్సే. ఈసీ కఠినమైన నిబంధనలు పెట్టడంతో అంతా గప్‌చుప్ కానుంది. ప్రచారాల సమయం ముగిసిన వెంటనే మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాల పరిధిలో 144 సెక్షన్ అమల్లోకి రానుంది. మే 13 సాయంత్రం వరకు ఉంటుంది. ఇతర ప్రాంతాల నుంచి పార్టీ, అభ్యర్థుల ప్రచారం కోసం వచ్చి మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో ప్రచారాలు చేసిన బయటి వ్యక్తులందరూ సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాల్సి ఉంటది. ఇప్పటి వరకు అనుమతులు పొంది బస చేసిన పంక్షన్ హాల్స్, హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, ఫామ్ హౌస్‌లు, ఇతర సముదాయాల్ని సాయంత్రం తర్వాత ఖాళీ చేయాలి. వాటిని పోలీసులు, ఇతర బృందాలు తనిఖీలు చేస్తాయి. ఇప్పటికే పార్టీలు, అభ్యర్థుల పరంగా సర్వేలని, ఎగ్జిట్‌పోల్స్, ఒపినీయన్ పోల్స్ ఇచ్చారు. సోషల్ మీడియాలో బల్క్ మెసేజ్‌ల రూపంలో ప్రచారం చేశారు. సాయంత్రం 6 తర్వాత అంతా బంద్ కావాల్సిందే. టీవీలు, పత్రికలు, సోషల్ మీడియాలో ఏలాంటి ప్రకటనలు, మెసేజ్‌లు, ప్రచారాలు సాగించకూడదు. 48 గంటల పాటు మద్యం షాపులు బంద్ కానున్నాయి.

ఇక తాయిలాల పర్వం..

సభలు, సమావేశాలు బంద్ కావడంతో ఇక తాయిలాల పర్వం కొనసాగనుంది. ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక ఈ రెండు రోజులు మరో ఎత్తు అన్నట్లుగా వ్యూహాలు అమలు కానున్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ రూపాల్లో తాయిలాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తారు. ముఖ్యంగా పోలింగ్ బూత్ వారిగా ఓటర్లకు డబ్బులు, మద్యం, ఇతర వస్తువుల్ని పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నమూనా బ్యాలెట్ చూపుతూ పోల్ స్లీప్స్ పంచుతూ ఓటర్లను కలిసేందుకు వీలుంటది. ఆ పేరి ట ఓటర్లకు డబ్బులు, మద్యం పంపిణీ చేసేందుకు పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే మూడు పార్టీల అభ్య ర్థులు తమ క్యాడర్‌కు డబ్బులు, మద్యాన్ని క్షేత్రస్థాయిలో అందజేశారు.వాటిని పంపిణీ చేసే పనిలో నిమగ్నం కానున్నారు.

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : క్రాంతివల్లూరు

48 గంటల సైలెన్స్ పీరియడ్స్‌లో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జహీరాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల తర్వాత బయటి వ్యక్తులు వెంటనే ఖాళీ చేయాలన్నారు. ప్రచారాలు బంద్ కావాలన్నారు. పోలీస్, ఇతర బృందాల నిఘా మరింత పెరిగిందన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు, పార్టీలు సహకరించాలన్నారు.





మోడీ గ్యారెంటీ శుద్ధ అబద్ధం..

తప్పుడు ప్రచారాలు చేస్తున్న మోడీ
ఎన్డీఏకు 200 సీట్లు కూడా రావు
సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య

నవతెలంగాణ-రామచంద్రాపురం,అమీన్పూర్

రామచంద్రాపురం పట్టణంలోని బీరంగూడ మెయిన్ రోడ్డు కమాన్ నుంచి మండే మార్కెట్ మీదుగా గుట్ట కమాన్ వరకు ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ.. మోడీ గ్యారెంటి అనేది పెద్ద అబద్దమన్నారు. అబద్ధాలతో మోడీ ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. ఆదానీ, అంబానీలకు దేశాన్ని దోచిపెట్టడం గ్యారెంటీ అని దుయ్యబట్టారు. అలాగే ధరలు పెరగడం, నిరుద్యోగం పెరగడం, పేదరికం పెరగడం, ఆత్మహత్యలు పెరగడం, ప్రభుత్వ రంగాన్ని అమ్మడం, ఆర్థిక వ్యవస్థ పతనం కావడం, మహిళల మీద అత్యాచారాలు జరగడం, రాజ్యాంగాన్ని సవరించడం, రిజర్వేషన్ ఎత్తివేయడం గ్యారెంటీ అంటూ విమర్శించారు. అందుకే ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. కుల, మతాల మధ్య చీలికలు తెస్తున్నారని, ఘర్షణ సృష్టిస్తున్నారన్నారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని.. అందుకే కమ్యూనిస్టు పార్టీ ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలియజేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులుపాండురంగ రెడ్డి, నర్సింహారెడ్డి, జార్జ్, వివిస్ రాజు, మల్లేష్, నాగప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, మూర్తి, రామకృష్ణ, శ్రీనివాస్, ఏడుకొండలు, రాములు, విష్ణు, లకన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పార్టీ కాదు.. పెట్టుబడిదారుల పార్టీ బీజేపీ

- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్
- సిద్దిపేటలో లక్ష మెజార్టీ వెంకటరామిరెడ్డికి ఇవ్వాలి
- రాష్ట్ర, దేశ భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయాలని హితవు

నవతెలంగాణ-సిద్దిపేట



పేదల అవస్థలు పట్టించుకోని, రైతులు, బడుగు బలహీన వర్గాల, నేతన్నలను పట్టించుకోని పార్టీ బీజేపీ పెట్టుబడుదారుల పార్టీ అని, సామాన్యుల పార్టీ కాదని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం పాత బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడుతూ.. బేటి పడావో బేటి బచావో అమలైందా, అచ్చేయ్ దిన్ వచ్చిందా అని ప్రశ్నించారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాలలో 15 లక్షలు వేశారా అని ప్రశ్నించారు. ప్రజల మధ్య విద్వేషాలను తెచ్చే పార్టీ అంటూ బీజేపీని విమర్శించారు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠమే చూపించిందని.. మహిళలకు రూ 2500 వచ్చాయా, రైతు రుణమాఫీ జరిగిందా, రైతుబంధు పడ్డాయా , ఒక్క స్కీమ్ అన్న అమలైందా అని ప్రశ్నించారు. విద్యుత్ కోతలు మొదలయ్యాయని, రంగనాయక సాగర్ ఎండబెట్టారని, కేవలం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం మాత్రమే అమలవుతుందన్నారు. రాష్ట్ర , దేశ భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తమ పాలనలో 30 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని, డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ అమలైందా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ కుల, మతాలు తేడా లేకుండా అందర్నీ కాపాడుకున్నామని అన్నారు. రెండు వేల పింఛన్ ఇచ్చామని, 4000 పింఛన్ కాంగ్రెస్ ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ సీఎం గా ఉన్నప్పుడు జిల్లా కావాలని అడిగామని, నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత జిల్లా చేసుకున్నామని, గోదావరి జలాలు, రైలు తెచ్చుకున్నామని అన్నారు. సిద్దిపేట జిల్లా రద్దు చేస్తా అంటున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరో యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి చదువుకున్న వ్యక్తి అని, ఎమ్మెల్సీ పదవి ఉన్నప్పటికీ పోటీలో ఉండి, గెలిస్తే ఏడు నియోజకవర్గాలలో ఏడు కళ్యాణ మండపాలు నిర్మించి రూపాయికి ఇస్తానని, 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటుచేసి పేద విద్యార్థుల చదువుకు కృషి చేస్తా అంటున్నాడని, మనం సిద్దిపేట నుండి ఒక లక్ష మెజార్టీ ఇచ్చి గెలిపించుకుందామని కోరారు. బీఆర్‌ఎస్ పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చామని కాంగ్రెస్ పాలనలో వచ్చిందా అని అడిగారు. బీఆర్‌ఎస్ సెక్యులర్ పార్టీ అని అన్నారు. వెంకట్రామిరెడ్డిని గుర్తించుకునే బాధ్యత అందరిదన్నారు. అంతకుముందు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేట పేరును చరిత్ర పుటల్లో నిలిపిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. సిద్దిపేట జిల్లాను, రైల్వే లైన్, గోదారి జలాలను కారణజన్ముడు కేసీఆర్ పాలనలో సాధించుకున్నామని అన్నారు. వెంకట్రామిరెడ్డిని ఓటుతో దీవించాలని కోరారు. అంతకు ముందు ముస్తాబాద్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, జెడ్పిచైర్‌పర్సన్ రోజా శర్మ, మాజీ ప్రజా ప్రతినిధులు రసమయి బాలకషన్, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.



సురేష్ షెట్కర్ విజయం ఖాయం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు ఖాయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కర్ ధీమా వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ మండలంలోని హుక్రాన జి, అంత్వర్, పైడిపల్లి, రుద్రారం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నదన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు హంగు ఆర్భాటాలకే పరిమితమయ్యాయన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి ఈ ఎన్నికల్లో సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాగా మండలం పార్టీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, సంగారెడ్డి, బసిరెడ్డి, నగేష్, రాములు, వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ వార్డ్ సభ్యులు నర్సిములు, విఠల్ కాంగ్రెస్‌లో చేరారు.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నదని చాల్కి గ్రాగ కాంగ్రెస్ నాయకులు మును పటేల్ అన్నారు. చాల్కి, న్యాల్‌కల్, రేజింతల్ ఆయా తదితర గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం కాబట్టి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో నాయకులు సిద్ధి లింగయ్య స్వామి, దత్తు, రాజప్ప పటేల్, రియాజ్, రాజేష్ తదితరులున్నారు.



బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-న్యాల్‌కల్

పదేండ్ల అధికారంలో ప్రజలకు గుర్తిండిపోయేలా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అన్ని వర్గాలను ఆదరించిందన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నరసింహారెడ్డి, మల్గి మాజీ సర్పంచ్ మారుతి యాదవ్, ప్రవీణ్, షబ్బీర్ ఖాన్, రాజేందర్ రెడ్డి తదితరులున్నారు.



బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జోగిపట

ఆందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 9,10,11,12 వార్డుల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ మరొక్క సారి ప్రజలను మోసం చేయడానికి వస్తుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టి మిద వ్యతిరేకత కనపడుతుందని, బీఆర్‌ఎస్ ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని వార న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డిబి నాగ భూషణం, మాజీ ఎంపీపీ రామా గౌడ్, పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు చాపల వెంకటేశం, బిర్లా శంకర్, మహేష్ యాదవ్, ఉస నాగరాజు, నాయి కోటి అశోక్, మల్లేష్, శంకర్, సంతోష్ వెంకటరమణ, జగ్గు, కృష్ణ పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

- నీలం మధును ఆశీర్వదించండి..
- రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ
- నంగునూరు మండలంలో నీలం మధు ప్రచారం

నవతెలంగాణ-నంగునూరు

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంతో నంగునూరు మండలం దద్దరిల్లింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నంగునూరు మండలానికి మంత్రి హెూదాలో తొలిసారి చేరుకున్న అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్ల మెంట్ ఇన్చార్జి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధుకు సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్వాగతం కలికారు. నంగునూరు వివేకా నంద సరికల్‌నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మంత్రి మాట్లాడుతూ.. మాయ మాటలు నమ్మి మోసపోకుండా.. ప్రజాసేవ చేసేందుకు మీ ముందుకు వచ్చిన పేదింటి బిడ్డ నీలం మధు ముదిరాజ్‌ను ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కుటుంబంలో ఎవరిదైనా పెళ్లి జరిగితే వెనక, ముందు ఎలాగైతే ఆలోచన చేస్తామో? రాజకీయాల్లో సైతం అభ్యర్థి వ్యక్తిత్వం, మనిషి ఎలాంటి వ్యక్తో చూడాలన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు, బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఇక్కడికి వచ్చారా?.. వారిద్దరూ కూడా కోట్లకు పడగలెత్తిన వారేనని విమర్శించారు. వారిని ఎప్పుడైనా కలిశారా? కనీసం చూశారా అని ప్రశ్నించారు. ఫోటోలు, ఫ్లెక్సీలలో వారి ముఖాలను చూడండన్నారు. సిద్దిపేటలో పేరున్న మాజీ మంత్రి హరీశ్‌రావు ఇంటికి ఎప్పుడైనా పోయారా అని ప్రజలను అడిగారు. బీఆర్‌ఎస్, బీజేపీ వాళ్లు పెద్దవాళ్లకు పనిచేస్తారు తప్పా.. పేదోళ్లను పట్టించుకోరని దుయ్యబట్టారు. బీజేపీతో బీఆర్‌ఎస్ కుమ్మక్కు అయిందని ఆరోపించారు. ఈ ఎన్నికలలో బిజెపికి ఓటేస్తే ఎంపీలను అమ్ముకుంటారని విమర్శించారు. బీఆర్‌ఎస్‌ను ప్రజలు గద్దె దింపిన కూడా మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని బూతులు తిడుతూ రెచ్చగొడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా కానీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అందరి బతుకులు బాగుపడతాయన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ వల్ల మాయ మాటలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని సూచించారు. పేదింటి బిడ్డ అయినా నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సైతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చెబుతున్నాయని ఫోన్ సంభాషణ వినిపించారు.

కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తిని : నీలం మధు



పంచాయతీ సర్పంచి నుంచి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తెలుసునని ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. కార్నర్ మీటింగ్ లో అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ.. తనను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ప్రజాసేవ చేసేందుకు ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించాలని ఈ సందర్భంగా నీలం ప్రజలను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి మన్సూద్, టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, ఎనగందుల యాదగిరి, ఎనగందుల నితిన్, బాగు శ్రీకాంత్, చెలికాని యాదగిరి యాదవ్,జంగిటి శ్రీనివాస్, దాసరి కిషన్, గుంటిపల్లి శ్రీనివాస్, గౌర బోయిన సంపత్,ఎంబి.నాగరాజు, రాగుల కనకయ్య, తిప్పని రమేశ్, రవీంద్ర చారి, పిల్లి నారాయణ,గాండ్ల రమేశ్, గోనె పల్లి శివ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో సంజీవ్‌రావు పాటిల్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు సంజీవ రావు పాటిల్ గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్‌తో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతా.. గ్రామీణ ప్రాంత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎ స్‌తోనే సాధ్యమన్నారు. కాబట్టి జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగారం, గఫూర్, సాయిలు,



నర్సింలు, ఇస్మాయిల్, దత్తు నాయక్, విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6,7,8,9, 10వ వార్డుల్లో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీహారిక, గోపాలమ్మ చంద్రయ్య, కోప్షన్ సభ్యులు మునీర్, స్థానిక నాయకులు లక్ష్మా రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపాల్ నాయకులు చంద్రారెడ్డి, రమణయ్య, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీ



సీ రాజు, నర్సింహా రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శనివారం | 11 మే 2024 | www.navatelangana.com

బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బాచేపల్లి, కల్హేర్ మండలంలోని మహాదేవపల్లి దేవుని పల్లి, కల్హేర్ గ్రామాల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కుమారుడి అభిషేక్ పాటిల్‌తో కలిసి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్ రెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ ఎంపీగా బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహదేవ్‌పల్లి గ్రామంలోని సుమారు 10 కుటుంబాలు బీజేపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల యూత్ అధ్యక్షులు పులకంటి సంతోష్, బాచేపల్లి సంతోష్ రెడ్డి, బేతయ్య గ్రామ నాయకులు శివరాంపల్లి కిష్టయ్య, మేదరి అంజయ్య తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డినగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-రామచంద్రపురం

రామచంద్రాపురం పట్టణంలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో వెంకటరామిరెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరై.. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కాలనీవాసులను కోరారు. అనంతరం కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ పుష్ప నగేష్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్, పరమేష్ యాదవ్, మల్లేష్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 13న వేతనంతో కూడిన సెలవు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ /జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు. 13న(సోమవారం) అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు పరిశ్రమలకు ఎన్నికల సమయంలో(ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెలవు) వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించినట్టు చెప్పారు.



నేడు పటాన్‌చెరుకు రానున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా పటాన్‌చెరు పట్టణంలో నేడు(శనివారం) జరిగే రోడ్ షోలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారని.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి రోడ్ షో నిర్వహించే రూట్ మ్యాప్‌తో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద పరిశీలించారు. అనంతరం కాట మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంటులో నీలం మధు గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్ లో జరిగిన జనజాతర సభకు తరలివచ్చిన ప్రజలే అందుకు నిదర్శమన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి నేటి రోడ్డు షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



రాళ్ల కత్వలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ నేతృత్వంలో శుక్రవారం విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి.. కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. గత పదేండ్లలో కేసీఆర్ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని నర్రిగూడెంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ ప్రచారాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సింహారెడ్డి మోహన్ బిక్షపతి గౌడ్, శ్రీనివాస్, రమేష్,రాఘవేందర్ రెడ్డి,సత్యనారాయణగౌడ్,అనిల్ మల్లేష్, మల్లేష్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం ఖాయమని మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మునిసిపల్ పరిధిలోని మల్లన్న బస్తీలో వెంకట్రాంరెడ్డికి మద్దతుగా శుక్రవారం గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారిగా పరిపాలనలో అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డి విజయంతో అభివృద్ధి సాధ్యమన్నారు. కాబట్టి కారు గుర్తు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బొల్లారం అధ్యక్షులు వి.హనుమంత్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీలు యాదయ్య గౌడ్, రాగాల లక్ష్మి నాయుడు, శేషారెడ్డి, అశోక్, మల్లారెడ్డి, సంపత్, ఎల్లప్ప, శ్రీను, శంకర్, సత్యనారాయణ, వేసంకటేశ్వర రావు, రవి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మనూర్

నాగిలిగిద్ద మండలంలోని గోందేగావ్, మావినాలి, షాపూర్, మనూర్ మండలంలోని రానాపూర్, మైకోడ్, బోరంచ తదితర గ్రామాల్లో బీజేపీ శ్రేణులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసుతున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ.. కమలం గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మండలాల నాయకులు నిజనందరెడ్డి, ఈశ్వరప్ప, రాజశేఖర్, కృష్ణ, రాములు, విరమణి, నాగశెట్టి తదితరులున్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన నిజాంపేట గ్రామంలో బీజేపీ మండలాధ్యక్షులు కృష్ణ, కన్వీనర్ కాశీనాథ్, అంజి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీబీ పాటిల్‌ను గెలిపించాలని కోరారు.



బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడుద్దాం

ఘనంగా బసవేశ్వర జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-జోగిపేట

సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా బసవేశ్వరుడి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.

జోగిపేట పట్టణంలోని బసవేశ్వరుడి విగ్రహానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాత్మా బసవేశ్వరుడు బోధించిన సిద్ధాంతాలు ఆచరణీయమన్నారు. హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో మహాత్మ బసవేశ్వరుడిది ప్రత్యేక స్థానమన్నారు. బసవన్న, బసవుడుగా, విశ్వగురుగా సమాజానికి అందించిన సేవలను, సిద్ధాంతాలను కొనియాడారు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయ వాది అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, జోగుపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, డి. శంకర్, రంగ సురేష్, కే. నాగరాజు, దుర్గేష్, చందర్, హరికృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, మాజీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ జాతీయ రహదారి పక్కనగల అశ్వారుడ బసవేశ్వరుడి విగ్రహానికి మ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కులం మతం వర్ణ వివక్షత లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటి చెప్పిన గొప్ప అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలన్న లక్ష్యంతో.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పైన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. అదే స్ఫూర్తితో బీరంగూడలో 12 అడుగుల అశ్వరుడా బసవేశ్వరుడి విగ్రహాన్ని గతేడాది ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. అనంతరం బీరంగూడ చౌరసాలో గల మహాత్మ బసవేశ్వరుడు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బీఆర్ఎస్ నాయ కులు ఆదర్శ్ రెడ్డి, బసవేశ్వర్, పరమేష్ యాదవ్, అఫ్జల్, జ గదీశ్వర్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

మనూర్ : మనూర్, నాగలిగిద్ద మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దోశపల్లిలో జరిగిన ఉత్సవాల్లో ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బసవేశ్వరుడు అందరి వాడు అని.. ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. మతం, కులానికి సంబంధం లేకుండా అందరు భక్తి మార్గంలో నడుచుకోవాలన్నారు. బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. కాగా పలు గ్రామాలల్లో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి సంగారెడ్డి, కె దిగంబర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు దత్తు, రాజు, కుశప్ప, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రం బై పాస్ రోడ్డు కూడలిలో ఉన్న మహాత్మా బసవేశ్వరుడి విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలోని కుల, సామాజిక వివక్షతను తొలగించడానికి మహాత్మా బసవేశ్వరుడు వందల ఏండ్ల క్రితమే తన బోధనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆశయాలు స్ఫూర్తి దాయకని.. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిది పురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం సాయి తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని రేజింతల్, న్యాల్‌కల్ గ్రామాల్లో బసవేశ్వర జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బసవ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వెళ్లి.. హర్తి అభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు.









కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు



నవతెలంగాణ-కల్హేర్

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదని.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేట మండలంలోని రామ్‌రెడ్డిపేట, నాగ్‌దార్ మునిగేపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు పాలన చేరువయ్యే విధంగా నూతన మండలాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించా మన్నారు. తాండాలను గ్రామ పంచాయతీలో మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పాత సమస్యలు మళ్లీ పుట్టికొస్తున్నాయన్నారు. కరెంటు కోతలతో రైతులు మళ్లీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రమంతటా తాగునీటి సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ నాయకులు మాత్రం ఇప్పటికే అబద్ధపు హామీలనే చెప్పుకుంటూ.. ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మరోపక్క మతం, దేవుళ్ల పేరిట రాజకీయం చేస్తూ బీజేపీ పబ్బం గడుపుకుంటున్నదన్నారు. కానీ అభివృద్ధి కావాలంటే అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూతురు, రాష్ట్ర నాయకురాలు మహా రెడ్డి శ్రేయ రెడ్డి, వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ముజామిల్, మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, మాజీ సర్పంచ్ ఈశ్వర్, పెద్దలు జనార్దన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మే 13న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆ రోజున కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్‌కు మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలందరూ పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం తేది 23-03-2024న జీవో ఆర్ నం.222 పేరుతో.. ఎన్నికల రోజు (13-05-2024) వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించింద న్నారు. అయితే 2/5/2024న రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరి రాణి కుముదిని పేరుతో ఇచ్చిన మెమోలో పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే హాలిడే వర్తిస్తుందని పేర్కొనడం తీవ్ర గందర గోళానికి దారి తీసిందన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మధ్యలో ఉన్న షిఫ్ట్ కార్మికులకు మాత్రమే హాలిడే వర్తిస్తే మొత్తం కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవడం సాధ్యం కాదన్నారు. హాలిడే విషయంలో ఇప్పటికే కార్మికులను యాజమాన్యాలు బెదిరిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా సంగారెడ్డి జిల్లాలోనే 1300 పైగా పరిశ్రమలున్నాయని.. ఈ పరిశ్రమలో సుమారు 4లక్షల వరకు కార్మికులు పని చేస్తున్నారన్నారు. కాబట్టి ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకొని మొత్తం కార్మికులు ఓటింగ్‌లో పాల్గొనేలా 13న పూర్తి రోజు సెలవును అమలు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

అవినీతి బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మతతత్వ అవినీతి, బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి పిలుపు నిచ్చారు. మెదక్ పార్లమెంటులో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రామ చంద్రరెడ్డికాలనీ, ఇంద్ర కాలనీలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లా డుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అమ్మేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడు తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని తీసుకురావాలని చేస్తున్న కుట్రలను చేదిస్తూ ఢిల్లీలో రైతాంగ ఉద్యమం జరుగుతున్న కాలంలో కాల్పులు జరిపి రైతులను పొట్టన పెటుకున్నారని ఆరోపించారు. వామపక్ష పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళలకు, మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని ఉద్యోగ అవకాశాలు లేక ఉన్న ఉద్యోగాలను పోవడానికి కారణమైందన్నారు. కాబట్టి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ.. కుల, మతం, దేవుడిపేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ వామపక్షాల ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకురాలు మనీ, పద్మమ్మ, సునీత, అనిత, మల్లమ్మ, ఎల్లమ్మ, రమాదేవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓడిపోతోనే కార్మికులకు భవిష్యత్..



నవతెలంగాణ-గుమ్మడిదల

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతేనే కార్మికులకు భవిష్యత్ ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య అన్నారు. ఈ మేరకు గుమ్మడిదల మండలం బొంతపల్లిలో గల వివిధ పరిశ్రమల వద్ద సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మదును గెలిపించాలని కోరుతూ శుక్రవారం కరపత్రాలు చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాటల్లాడుతూ.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే కార్మికులకు లాభమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా యజమానులకు అనుకూలంగా మార్చిందన్నారు. అభివృద్ధి మీద చర్చ కాకుండా మత రాజకీయాలు, విభజన రాజకీయాలకు బీజేపీ తెరతీస్తున్నదన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు పెనుప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం), సీఐటీయూ నాయకులు శ్రీధర్ రావు, నరసింహ గౌడ్, రవి, గోపాల్ రెడ్డి, నాగరాజు, దుర్గారావు ఎస్ రామకృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, ప్రజా, కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించి.. ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదును భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పదేండ్ల బీజేపీ పాలనలో సమస్యలేమీ పరిష్కారం కాలేదన్నారు. ఎమర్జెన్సీని మించిన నియంత్ర పోకోడలు బీజేపీ సాగిస్తున్నదని మండిపడ్డారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని మండిపడ్డారు. మతం, రాముడి పేరుతో ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నదని ఆరోపించారు. దేశంలో అసమానతలు పెరిగిపోయాయన్నారు. అదానీ, అంబానీల కోసమే బీజేపీ పనిచేస్తున్నదని మండిపడ్డారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి.. బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంది కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు టీ భూషణం, అనిల్, ఇక్బాల్, టీ మల్లేశం, శ్రీనివాస్ నాగరాజు సుధాకర్, యోసబ్, నీలం మల్లేశం, ఆనంద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని వద్ద విస్తృత ప్రచారం



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి కూలీల పని ప్రదేశానికి వెళ్లి బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీలు అని లేని పోని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టబడ్డాయన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోసం మొహమ్మద్, అలీసొసైటీ వైస్ చైర్మెన్ రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, అబ్రహం, స్వామిదాస్, రాములు, భూపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



నవతెలంగాణ-కల్హేర్

ఎంపీ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏఐఎఫ్బి(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ) ఎంపీ అభ్యర్థి గుర్రపు మచ్చందర్ శుక్రవారం బైక్ ర్యాలీతో మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కల్హేర్ మండల్ మార్డి గ్రామానికి చెందిన ఆయన జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. కాగా ఆయన స్వగ్రామమైన మార్డి నుండి సుమారు 200 బైక్‌లతో ర్యాలీ ప్రారంభమై.. బిబిపేట్ మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు నల్లవాగు, తడ్కుల్, కంగ్టి, రేకల్ ఆయా తాండాల మీదుగా నారాయణఖేడ్ చేరుకున్నది. ఈ సందర్భంగా మచ్చేందర్ మాట్లాడుతూ.. తన సింహం గుర్తుకే ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. ఇక్కడ పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి గత పదేండ్లు ఎంపీగా ఉండి ఏనాడు నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. ఐదేండ్లు ఎంపీగా ఉన్న సురేష్ షెట్కార్ తన స్వార్థ స్వలాభం కోసం ఆలోచించారు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ ఎంపీపీ గుర్రపు సుశీలమ్మ అంజయ్య. స్థానిక సీనియర్ నాయకులు నాగిరెడ్డి, చెన్నారెడ్డి, గుర్రపు జలంధర్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి.. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



నవతెలంగాణ-కంది

కేంద్రంలోని బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని, మతోన్మాదుల చెర నుంచి దేశాన్ని విముక్తి చేసుకోగలమని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు అన్నారు. బీజేపీ పదేండ్ల పాలన, మోసాలపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రచురించిన బులిటెన్‌ను శుక్రవారం చర్లగూడెం, ఎర్దనూర్ గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. బీజేపీ కబంధహస్తాల్లో బందీగా ఉన్న దేశాన్ని కాపాడుకోవాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. మోడీ పదేండ్ల పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు ప్రమాదం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, మాణిక్యం, చంద్రమౌళి, బుచ్చిరెడ్డి, మానెయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శేఖర్, నరసింహులు,శంకరయ్య, నాగేష్, మల్లయ్య, రాజ మల్లయ్య, నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ వాది బసవేశ్వరుడు

కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో అక్షయ తృతీయ సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బసవేశ్వరుడు హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరని తెలిపారు. ఆయన సమాజంలో కుల, వర్ణ, లింగ బేధాలు లేవని, అందరం సమానమేనని సుమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారన్నారు. అందుకనే బసవేశ్వరుడిని బసవన్న, బసవుడు, విశ్వగురు అని పిలుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మంగ నాగరాజ్ గౌడ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, లవన్, భానుప్రకాష్, సిద్ధిరాములు, చైతా, వసతి గృహ సంక్షేమ అధికారులు మనోహర్, సుధాకర్ రెడ్డి, ప్రణయ్, మహేందర్ రెడ్డి, నవీన్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ.



నవతెలంగాణ-పాపన్నపేట

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన పాపన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై నరేష్ కథనం ప్రకారం..గ్రామానికి చెందిన రేశబోయిన నాగరాజు హైదరాబాద్ లో ఉంటున్నాడు.ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగుల గొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో నుండి 30తులాల వెండి వస్తువులు, 43అంగుళాల ఎల్ఈడి టీవీని ఎత్తుకెళ్లారు.శుక్రవారం ఉదయం సమయంలో ఇంటి సమీపంలో ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి.

పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ రామేశ్వర్ సింగ్



నవతెలంగాణ-పాపన్నపేట

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్ సూచించారు. శుక్రవారం ఆయన పాపన్నపేట ఎస్సై నరేష్‌తో కలిసి మండల పరిధిలోని కొత్తపల్లి, యూసుఫ్ పేట పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఏమేమి ఉన్నాయి అని ఎస్ఐ నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటర్లు 100% ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు, మండలంలో ఏలాంటి అవాంఛనీయుల సంఘటన జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టాల్సిందిగా పాపన్నపేట ఎస్సైకి సూచించారు. అనంతరం పాపన్నపేట పోలీస్ స్టేషన్ సైతం పరిశీలించారు. ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

నీలం మధును గెలిపించాలి



నవతెలంగాణ-కొల్చారం

ఎనలేని సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజాక్షేత్రంలో నిలిచిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ప్రజలు ప్రజాదరణ విస్తరిస్తుందని ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం వారు పైతర గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధు ముదిరాజును గెలిపించాలని కోరారు. ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్లూకోస్ డబ్బాలను పంపించేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరిట పేద రైతుల భూములు గుంజుకుని వారి పొట్టన కొట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఏం మొహం పెట్టుకుని ప్రజలను ఓటు అడుగుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు కుమ్మరి భూమయ్య, సీనియర్ నాయకుడు మాడబోయిన మల్లేశం, యూత్ అధ్యక్షులు అంతయ్య, నాయకులు మాడబోయిన శేఖర్ కార్తిక రాజు, కుమ్మరి శివకుమార్, తాటి మల్లేశం, ప్రవీణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రాంరెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-వెల్దుర్తి

మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా శుక్రవారం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ చందర్, అశోక్ గౌడ్, తోట నరసింహులు, తన్నీరు రమేష్, కొత్త గంగాధర్‌లు ఎలుక పల్లి గ్రామంలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరులతో మాట్లాడారు గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలు నమ్మవద్దని చెప్పారు. హల్దీ వాగు పై చెక్ డాంల నిర్మించుకొని సాగు తాగునీటి కొరత లేకుండా చేసుకున్నామన్నారు. కరెంటు కొరత రైతుబంధు కల్యాణ లక్ష్మీ ఎన్నో పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు చెందిందని వారు గుర్తు చేశారు. కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

ఎన్నికల హామీలన్ని నేరవేరుస్తాం.



నవతెలంగాణ-పెద్దశెంకరంపేట

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేసి తీరుతామని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోలా సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు కొలపల్లి మల్కాపూర్ మూసాపేట్ పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అనేక పథకాలు అమలు చేసిందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలోఅభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్‌ను అత్యధిక మెజార్టీ గెలిపించాలన్నారు ఆగస్టు 15 నాటికీ రైతు రుణమాఫీ చేస్తుదనన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆర్ మధు జనర్ధన్ శ్రీనివాస్ గౌడ్ నారాయణ గౌడ్ రాజేందర్ గౌడ్ సాయిరెడ్డి అంజిరెడ్డి ఎంపీటీసీ రాజు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దశంకరపేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కుక్కల అంజయ్య తో పాటు పలువు యువకులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి బీజేపీలోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీకి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచులు సూర్య ప్రకాష్ అశోక్ వడితి సుభాష్ దామోదర్ ఉప్పరి సాయిలు శ్రావణ్ కుమార్ శ్రీహరి కృష్ణ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ- వెల్దుర్తి

గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు సబ్బండ వర్గాల సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో వెల్దుర్తి మండల నాయకులు మోహన్ రెడ్డి కోదండ కృష్ణ గౌడ్ ప్రతాపరెడ్డి మల్లేశం చారిల ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వారికి కండువా కప్పి పార్ట్ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం సమిష్టిగా కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

నంబర్ వన్ రాష్ట్రంగా ఏర్పాటు చేసిన కేసీఆర్

- ఇంటింటికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారం
- పలువురుని ఆకట్టుకున్న పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి నీరాజనాలు పలికి కొందరు మహిళలు శాలువాతో సన్మానించారు. శ్రీనివాస్ హెూటల్లో టిఫిన్ చేయడంతో పలువురు విస్మయానికి గురయ్యారు. టిఫిన్ చేసి చాయి తాగి టేస్ట్‌గా ఉందనడంతో పలువురి ఆకర్షణకు గురయ్యారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. నెల రోజుల లోపల పింఛన్ ఇస్తామని చెప్పి రూ.2016 మాత్రమే ఇస్తున్నాడని, రెండు లక్షలు మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికీ చేయలేదన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. ప్రజలలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని పార్లమెంటు ఎన్నికలలో మాత్రం వెంకట్రామిరెడ్డి గెలుస్తున్నాడని భరోసా వ్యక్తం చేశారు. వెంకట్రాంరెడ్డి గెలుపుతో మెదక్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చెలిమేటి నాగరాజు, రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదే చంద్రం, రెడ్డిశెట్టి రవీందర్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు , మండల రైతు సమన్వయ కన్వీనర్ సంపత్ , మండల ఎన్నికల ఇన్చార్జి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ అనూష లక్ష్మీ నరసింహ్లు అబ్దుల్ అజీజ్, పిఎసిఎస్ చైర్మన్ పప్పుల బాపిరెడ్డి , కృష్ణారెడ్డి, రంజిత్ గౌడ్, సంగు స్వామి, పున్న వెంకటస్వామి, ఎల్ రాములు, తాడెం మల్లేశం, కొమ్మాట చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మహిపాల్ రెడ్డి ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-కౌడిపల్లి

బాన్సువాడ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కన్నారం గ్రామంలో పనిచేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ మహమ్మద్ నగర్ కొత్తచెరువు తండా గ్రామాలలో పనిచేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖ నాయకుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థిగా టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మరొక్కసారి మోసపోవడానికి అవకాశం లేకుండా కారు గుర్తుపై ఓటేసి వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని కూలీలను ఉద్దేశించి తెలిపారు వెంకట్రాంరెడ్డి గెలిచిన వెంటనే 100 కోట్ల రూపాయలతో ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో ఫంక్ష హాళ్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కిరాయితో ఫంక్షన్ హాల్ లను పది లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించనున్నట్లు తెలిపారు జిల్లా కలెక్టర్గా మంచి అనుభవం ఉన్న వ్యక్తి వెంకట్రాం రెడ్డి అన్నారు గ్రామ పంచాయితీలలో భారీగా మెజార్టీ ఇవ్వాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని గ్రామాలలో ఉన్నటువంటి పెండింగ్ పనులు ఉంటే ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో పనులు పూర్తి చేసుకుందామని తెలిపారు కూలీలకు శీతల పానీయాలు అందజేశారు. అనంతరం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామ గౌడ్ మనంతాయపల్లి తండా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎన్నికల ఇన్చార్జి శ్రీనివాసరావు నాయకులు అమర్ సింగ్ దుద్యమహమ్మద్ నగర్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనింటీ నర్సింలు బిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి నాయి కోటి శ్యాంసుందర్రావు, నాయి కోటి లింగం పటేల్ , మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ పటేల్, అనిల్, జహంగీర్, యాదుల్, పానీల్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హస్తం గూటికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



నవతెలంగాణ-చిలిపిచెడ్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య గారి రామ్ రెడ్డి, దుర్గాచలం, కరణం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ జన జాతర సభలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో సోమ్మక్కపేట గ్రామానికి చెందిన బెస్త దుర్గా చలం, కరణం శ్రీనివాస్, శీలం పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎల్లయ్య గారి రాంరెడ్డి, భాను రెడ్డి, దిశాంత్ రెడ్డి, కాంగ్రెస్ లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని ఆయన అన్నారు. నీలం మధును గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. అనంతరం చిలిపిచేడు మండల వైస్ ఎంపీపీ విశ్వంబర స్వామి మాట్లాడుతూ చిలిపిచేడ్ లో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తామని భారీ మెజార్టీ చిలిపిచేడు మండలం నుంచి ఇస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో చిలిపిచేడ్ మండల వైస్ ఎంపీపీ విశ్వంభస్వామి, తార విష్ణువర్ధన్ రెడ్డి, చిరంజీవి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ అండ్ టి పోటీలో బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ స్థానం

- మొదటి విజేతలకు పది లక్షలు బహుమతి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్ అతిపెద్ద ఇంజనీరింగ్ హ్యాకథాన్ టెక్థియం 2024 బెంగుళూరులో గురువారం నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మొదటి బహుమతిగా పది లక్షల నగదు, ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజీవ్ దూబే, కళాశాల డైరెక్టర్.లక్ష్మీ ప్రసాద్, ఈసీఈ,హెచ్ ఓ డి డా.బి.ఆర్.సంజీవ రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ హెచ్ ఓ డి డా. ఎస్. కృష్ణారావు లు తెలిపారు. ఈ పోటీలో దేశవ్యాప్తంగా 503 ఇంజనీరింగ్ కళాశాలలో నుంచి 36,765 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానంలో మొదటి విజేతలుగా పది లక్షలు బహుమతి, పాటు ప్రాజెక్ట్ ప్రత్యేక జ్యూరీ బహుమతి లభించింది. ఈ పోటీలో విజేతలకు 18 లక్షలకు పైగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై. డాక్టర్ టెస్సీ థామస్ బెంగుళూరు వేదికపై బి వి ఆర్ ఐ టి విద్యార్థులకు మెమెంటో తోపాటు ప్రశంసా నగదు బహుమతులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక ఆవిష్కరణలు భవిష్యత్తు-ఆధారిత ఇంజనీరింగ్ అనువర్తనాలను రూపొందించే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె వి విష్ణు రాజు, సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజీవ్ దూబే, డైరెక్టర్ డా.లక్ష్మీ ప్రసాద్, హెచ్ఓడిలు, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అశోక్ రెడ్డి, సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మోసం చేసిన కాంగ్రెస్

- వెంకట్రాం రెడ్డి విజయం ఖాయం
- బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు బోయిని రాజు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చి రైతులను మోసం చేశారని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు బోయిన రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు బోయిని రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆయాంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు జరిగిందని, నాలుగు నెలల కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రజలకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా పథకాలు అమలు చేసే ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు కురుమ బాల్ రాజు, అవుసుల బ్రహ్మం, రామ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, సాకలి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ అశోక్, ప్రసాద్, యాకూబ్, బిక్షపతి ఎర్ర, ఎర్ర లింగం, సూద దేవయ్య, రాజు, లక్ష్మారెడ్డి, పోతిరెడ్డి, బోయిన యేసు, బోయిని చిన్న యేసు, కురుమ రాజు, మంగలి లింగం, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ, కెసిఆర్ రాజకీయ కార్యదర్శి శేరి సుభాష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వృద్యాప్య పింఛన్ ఇవ్వకుండా ఎగ్గొట్టింది నిజం కాదా అని ప్రజలను అడిగారు. మళ్లీ ఓటు వేస్తే మరిన్ని ఇబ్బంది ఎదుర్కొంటామని వివరించారు.రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవ్వకపోతే తాను రాజీనామా చేస్తానని ఎందుకు సవాల్ చేయడం లేదని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ ఇచ్చే ఉద్దేశం లేదు దేవులందరిపై ఒట్టు వేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై రైతులు ఆలోచించాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాణిక్ రెడ్డి, తాజా మాజీలు సర్పంచులు సంధ్యారాణి సాయిలు, సరిత సాయ గౌడ్,యామిరెడ్డి,కిషన్ నాయక్,ఎంపీటీసీ జ్యోతి సిద్దిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపాల్ రావు, సంజీవరెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మన నీళ్లను మళ్లీ తెచ్చుకుందాం

- రోడ్ షో, ర్యాలీలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ - చేగుంట

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి, మన నీళ్లను మళ్లీ తెచ్చుకుందామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డిలు అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో శుక్రవారం ర్యాలీతోపాటు రోడ్ షో నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అబద్ధాలు చెప్పి మోసం చేసిన రఘునందన్‌కు ఓటమి భయం పట్టుకుందని, భయంతోనే వెంకట్రామరెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు.ఎన్నికల్లో గెలిచే దమ్ము లేక వెంకట్రామరెడ్డిని అరెస్టు చేయాలనడం సరైనది కాదన్నారు. మెదక్ పార్లమెంటు సీటును మూడుసార్లు గెలిచామని, మరోసారి వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం అయిందన్నారు. పార్టీని గెలిపించుకుని మళ్లీ ప్రాజెక్టుల నీళ్లను తెచ్చుకుందామన్నారు. అభివృద్ధి సాధ్యం కావాలంటే మళ్లీ వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని, ఒక ఐఏఎస్ అధికారిగా ఎంతో తెలుసన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి శిక్షణ కోసం కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా ఏర్పాటు చేసి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, మెదక్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, ఎంపిటిసి అయిత వెంకటలక్ష్మి రఘురాం, యువ నాయకులు డిష్ రాజు, అన్నం రవి, గొట్టాల నరేష్, నాయకులు సోమ సత్యనారాయణ, ఎరుకలి లక్ష్మణ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ



నవతెలంగాణ-నార్సింగి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రావమ్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ చిందం సబితా రవీందర్, జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి వెంకట రామ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అందరికీ న్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాలుగు నెలల లోనే కరువు వచ్చిందని కరెంటు, నీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. రెండు వేల పెన్షన్ ను నాలుగు వేలకు పెంచి అందిస్తామని చెప్పి ఇప్పటికీ పెన్షన్ ఇవ్వలేదని యువకులకు అండదండగా ఉంటానని మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. పేదల సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమై ఉంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఎంపీపీ చిందం సబితా రవీందర్, జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీ ఆకుల సుజాత మల్లేశం గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు, నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్, తాజా మాజీ ఉప సర్పంచ్ యోగి, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు, పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

కార్మికులను మోసం చేస్తున్న బీడీ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి

బీడీ కార్మికులకు మోసం చేస్తున్న సాయిబాబా, ఉత్తమ బీడీ పరిశ్రమల పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీడీ కామ్ గార్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు లక్ష్మణ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లక్ష్మణ మాట్లాడుతూ సాయిబాబా, ఉత్తమ బీడీ కంపెనీలు బీడీ కార్మికులకు అన్ని విధాలుగా నిలువునా మోసం చేస్తున్నాయని అన్నారు. ఒక్కో పరిశ్రమలో ఒక్కో సెంటర్లో దాదాపు 80 నుంచి 100 వరకు కార్మికులు, మొత్తం మీద సాయిబాబా బీడీ పరిశ్రమ లో దాదాపు పది వేల మంది, ఉత్తమ బీడీ లో ఆరు వేల వరకు కార్మికులు ఉన్నారని తెలిపారు. వెయ్యి బీడీ లకు కూలీగా 245 రూ 08 పైసలు ఇవ్వాల్సి ఉండగా, 25 తక్కువ చేసి చెల్లిస్తున్నారని, వెయ్యి బీడీ లకు 750 గ్రాము తునికాకు ఇవ్వాల్సి ఉండగా 550 గ్రాములు ఇవ్వడం వల్ల కార్మికులు మిగతా ఆకును స్వంత డబ్బులతో బయట కొనుగోలు చేసి నష్ట పోవలసి వస్తుందని చెప్పారు. పని చేసిన నెల రోజులకు పీఎఫ్ కట్టవలసి ఉండగా సాయిబాబా లో 30 శాతం కడుతూ, 70 శాతం మోసం చేస్తున్నారని, ఉత్తమ బీడీ లో 15 రోజుల పీఎఫ్ డబ్బులు కట్టి కార్మికులకు మోసం చేస్తున్నారని వివరించారు. పిఎఫ్ తక్కువ కట్టడం వల్ల 30 సం పని చేసినా పని దినాలు సరిపోక కార్మికులకు పెన్షన్ రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి శాఖకు సుమారు 20 నుంచి 30 మంది వరకు నాన్ పీఎఫ్ కార్మికులు పనించేస్తున్నారని, వారు సంవత్సరాల తరబడి పని చేస్తున్నా పర్మనెంట్ అవడం లేదని, దాని వల్ల ప్రభుత్వం తరపున వారికి అందాల్సిన ప్రతిఫలాలు అందడం లేవని మండి పడ్డారు. కొత్తగా పిఎఫ్ నంబరు కావాలంటే మూడు వెలు వసూలు చేస్తున్నారని, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. రామాయంపేటలో గల ఉత్తమ బీడీ పరిశ్రమ లో చేసే కార్మికులకు రావాల్సిన 15 కోట్ల ను యాజమాన్యం వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు మోసం చేస్తున్న కంపెనీల యాజమాన్యాల ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల సమస్యల పై ఎన్నిసార్లు అధికారుల దృష్టి కి తీసుకు వెళ్ళినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో లో రామాయంపేట మరియు ఇతర శాఖల ముందు నిరాహార దీక్ష, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలి



నవ తెలంగాణ-నిజాంపేట

మండలంలోని ప్రతి ఓటర్ ఓటును స్వేచ్ఛగా బాధ్యతగా వినియోగించుకోవాలని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగుస్తున్న సందర్భంగా ఎవరు కూడా రేపు సాయంత్రం 5 గంటల తర్వాత నుండి ఎవరు కూడా గ్రామాలలో ప్రచారం చేయకూడదన్నారు. గ్రామంలో ఎవరు కూడా రాజకీయ పార్టీల యొక్క కండువాలు కప్పుకొని గ్రామాలలో పార్టీలకు సంబంధించిన ప్రచారం కానీ గుర్తింపు చిహ్నాలు కానీ పంపకాలు చేయరాదన్నారు. సూచనలు అందరూ పాటిస్తూ గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పోలింగ్ సిబ్బంది వారికి , పోలీసు వారికి సహకరించి పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించగలరని కోరుచున్నామన్నారు.

భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-మద్దూరు



భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి కోరారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ అని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జహంగీర్‌ను భువనగిరి ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి, మండల కమిటీ సభ్యులు బేజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్, నరసయ్య, పరుశురాములు, పోశయ్య, మల్లయ్య, రమేష్ ,శీను, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం

నవతెలంగాణ-మర్కుక్



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ మొండి భాగ్యబిక్షపతి అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా చేతి గుర్తుకు ఓటు చేసి గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. 6 గ్యారంటీల్లో 5 గ్యారెంటీలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో ప్రతీ పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు కోరారు. మండల కేంద్రమైన మర్కుక్‌తో పాటు ఆయా గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఆయన చేసిన పదేళ్ల పాలనలో రైతులకు నిరుపేదలకు అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అసత్యపు అబద్ధాల వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని జిల్లా పేద ప్రజల సంక్షేమం కోసం తపించే వెంకట్రాంరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలి

నవతెలంగాణ-మద్దూరు



బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేశంను గెలిపించాలని గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటి ప్రపచారం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొప్ప కనకమ్మ నాగయ్య, నాయకులు కోడూరు సిద్ధికి, మనోహర్ యాదగిరి, గోరే, ఫర్విజ్, ఏజాస్, అబ్లా, సతీష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

ప్రతిభ డిగ్రీ కళాశాలలో నేడు ఉద్యోగ మేళ

నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రతిభ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో యాక్సిస్ బ్యాంక్‌లో శాశ్వత ప్రాతిపాదికన నియామకాల కొరకు ఈ నెల 11న కళాశాలలో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డా. సూర్య ప్రకాష్ రావు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు ఏదైనా డిగ్రీ/ బిటెక్ లో 50 శాతం మార్కులు కలిగివుండి, 1996-2003 మధ్య జన్మించి, 28 సంవత్సరాలు లోపు వయసు ఉన్నవారు అర్హులని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు శనివారం రోజు ఉదయం 10 :30 గంటల లోపు రెస్యూమే మరియు ఆకాడమిక్ సర్టిఫికెట్స్ తో కళాశాలలో హాజరై ఆవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు బ్యాంకు ప్రతినిధి కుమార్ ని 8106764653 నెంబరులో సంప్రదించగలరని తెలిపారు.

పాములపర్తిలో బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలో పాములపర్తి గ్రామంలో బీజేపీ మండల ఉపాధ్యాక్షులు తాడూరి మహేశ్ గౌడ్ అధ్వర్యంలో మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునంద్ రావుకు మద్దతుగా శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో బాగంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునంద్ రావును భారీ మోజారిటితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కెఎల్ఆర్ రాజు, కార్యకర్తలు తదితరులున్నారు.

కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒకటే

నవ తెలంగాణ-మిరుదొడ్డి



కాంగ్రెస్, బిజెపిలు అనాలోచితంగా వ్యవహరిస్తున్నాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మారం మల్లయ్య, మిరుదొడ్డి-2 ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మిలు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండల కేంద్రంలో లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఆయన అభ్యర్థి మిత్ర బృందం సభ్యురాలు రజిత , రామచంద్రరావు, రాజశేఖర్ రెడ్డి లతోపాటు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీ అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిఆర్ఎస్ కె ఎంపీ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఎంపిటిసి మిరుదొడ్డి -1 నర్సింలు, గ్రామ అధ్యక్షుడు బాబు, నాయకులు కమలాకర్ రెడ్డి, లింగం, గొల్ల రాములు, నగేష్ రెడ్డి, వెంకటయ్య, గొట్టం స్వామి, దారస్వామి, మల్లయ్య, శేఖర్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హాయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు

ఎంపీపీ గజ్జల సాయిలు

నవ తెలంగాణ-మిరుదొడ్డి



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ గజ్జల సాయిలు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. 10 సంవత్సరాల బీజేపీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనుకబడిందని గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కిష్టయ్య , కాంగ్రెస్ నాయకులు హర్షద్ పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కొయ్యడ కార్తీక్

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల బీజేవైఎం మాజీ అధ్యక్షుడు కొయ్యడ కార్తీక్ శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మండల అధ్యక్షుడు ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి చాలా బాగుందని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో ప్రభాకర్ అన్న నాయకత్వంలో హుస్నాబాద్‌ను మరింత డెవలప్ చేసుకోవాలని ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు చిత్తారు రవి, పొన్నం అనూప్, తదితరులు, పాల్గొన్నారు.

ముత్యాల తలంబ్రాలు అందుకున్న యాదగిరి దంపతులు

నవతెలంగాణ -గజ్వేల్



భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు శుక్రవారం నవ తెలంగాణ సీనియర్ పాత్రికేయులు నాయిని యాదగిరి దంపతులకు ముత్యాల తలంబ్రాలు, సీతారాముల శేష వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన కలం ద్వారా నిజాన్ని నిర్భయంగా వ్రాసి లోకానికి అందించి అందరి అభినందనలు అందుకుంటున్న నాయిని యాదగిరి దంపతులకు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ భద్రాచలం రాముని తలంబ్రాలు పవిత్రమని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో ప్రముఖులతోపాటు అందరికీ పంపిణీ చేస్తున్నామని ఆయన చెప్పారు.

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడిద్దాం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపిద్దాం
- సీ పీ ఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ- గజ్వేల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగం రద్దు చేస్తానని, ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లు తొలగిస్తానని చెబుతోందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చిందన్నారు. దేశంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడితే మణిపూర్ లాంటి అల్లర్లు జరుగుతాయని, దళితులు మహిళలు మైనార్టీలపై దాడులు పెరిగే పెరిగాయన్నారు. ప్రజల మధ్యన విద్వేష భావాలు పెంచుతున్నారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇవ్వలేదన్నారు. ఆధాని, అంబానీ నీరవ్, లలిత్ మోడీలకు మాత్రం రూ.10 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతులు, పేదలు బ్యాంకులకు అప్పు ఉంటే భయభ్రాంతులకు గురిచేసి అప్పులు వసూలు చేశారన్నారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్న బిజెపి ఎన్నికల అనంతరం అంబానీ ఆదాయం కోసం పని చేస్తారని అన్నారు.. 2021లో చేయాల్సిన జనాభా లెక్కలు , బీసీ కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు బిజెపి విధానాలు రాజ్యాంగానికి వ్యతిరేకమని మనుధర్మ శాస్త్రం ద్వారా పరిపాలన చేయాలని కుట్రలు చేస్తుందని ప్రజలు అర్థం చేసుకొని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. మల్లన్న సాగర్ బలవంతపు భూసేకరణ జరిపి నిర్వాసితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వలేదని రైతులపై లాటి చార్జీలు జరిపించి కాల్పులు జరిపారని ప్రజలకు అందుబాటులో ఉండని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఓడించాలన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ గజ్వేల్ ఏరియా నాయకులు సందిటి రంగారెడ్డి, బండ్ల స్వామి, ఎల్లేశ్వరం నరసింహులు, మాసన్పల్లి కనుకయ్య , మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జనగామ డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్ల బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఈ ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలు ఓడించడం ఖాయమని ఆయన తెలిపారు. భారత దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాముని పేరుతో రాజకీయాలు చేస్తున్నాడని అభివృద్ధి పేరుతో ఓట్లు అడగడం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని ఆయన తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోల సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, కార్యదర్శి బూరుగు శంకర్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కామిడీ రమణారెడ్డి, నాయకులు తాజ్ మహమ్మద్, పద్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

సంగుపల్లిలో కాంగ్రెస్‌కు అపూర్వ స్పందన

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



మండలంలోని సంగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చిందని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని మహిళలతో చేపట్టారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో మహిళలు భారీ ఎత్తున ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. 20 వార్డులో కాంగ్రెస్ ప్రచారం జోరుగా జరుతుంది. నియోజకవర్గంలో 175 గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం పార్టీ నాయకులు కార్యకర్తలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నీల మధు రోడ్ షోలు నిర్వహించగా మంత్రులు కొండ సురేఖ హాజరై ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిల్ సభ్యులు నక్క రేగొండ గౌడ్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, లక్ష్మణ్, నర్సింలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమత్ కృప సర్వజగద్రక్ష

నవ తెలంగాణ - సిద్దిపేట



హనుమత్ కృప సర్వజగద్రక్ష అని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట గణేష్ నగర్ లోని శ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ స్వాములతో కల్సి భిక్ష చేశారు. స్వామి ఆశీస్సులతో అందరికి శుభం కలగాలనీ, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దాదాపు 2000 మంది హనుమాన్ మాల దారులకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్వాములతో కల్సి భిక్ష చేయడం గొప్ప ఆనందంగా ఉందని, ఇంత కంటే గొప్ప పుణ్యం ఏముందన్నారు. మొట్టమొదటి భిక్ష కార్యక్రమం సిద్దిపేటలోనే ప్రారంభమై ఆదర్శంగా నిలిచిందన్నారు. సిద్దిపేట ఆధ్యాత్మికతకు, భక్తి పారవశ్యాన్ని సంతరించుకున్న ప్రాంతం అని, అదే స్ఫూర్తితో హనుమాన్ మాల దారుల బిక్షకు నెలవుగా మారిందన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ స్వాములతో కల్సి భిక్ష చేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్టాండ్ వద్ద వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య శేఖర్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అంబలి. వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. అనంతరం చలి వేంద్రం. ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది బిక్షపతి.పాల్గొన్నారు. అనంతరం సిద్ది బిక్షపతి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గయ్య శేఖర్, సిద్ది. బిక్షపతి మాట్లాడుతూ . మానవసేవే మాధవసేవ వాసవి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గత మూడు నెలల నుండి వాసవి క్లబ్ సేవలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన వాసవి యూత్ క్లబ్ నెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో గజ్వేల్ వాసవి క్లబ్ అవార్డు రావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ కుమార్ వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్ కోశాధికారి కాపర్తి సంతోష్ .వాసవి క్లబ్ సభ్యులు కైలాస ప్రశాంత్ ఉమేష్ సిరిపురం సత్యనారాయణ, నితీష్, రమేష్, ఆంజనేయులు, చంద్రశేఖర్, శ్రీకాంత్, జిల్లా చందు, భాస్కర్, విక్రాంత్, సందీప్, సంతోష్ వాటర్ బాటిల్ల దాత శ్రీలన, పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింట ప్రచారం

నవ తెలంగాణ-మిరుదొడ్డి:



పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు తధ్యమని ఆ పార్టీ నాయకుడు పిట్ల రవి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండ లం ధర్మారం గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపా రు. రాబోయే ఎని కల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాయ మాటలు చెప్పి మోసం చేసే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరుపల్లి గోపాల్ పటేల్, బాల్ రెడ్డి, యాదగిరి, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి



నవతెలంగాణ-కొమురవెల్లి

కుల మత వర్గ వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీస్తుపూర్వం 12వ శతాబ్దంలోనే కృషిచేసి గొప్ప సంఘసంస్కర్తగా పేరుగాంచిన మహనీయుడు బసవేశ్వరుడని మల్లన్న ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ కొనియాడారు. శుక్రవారం 891వ బసవేశ్వర జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో స్త్రీ,పురుష అసమానతలను, బాల్యవివాహాలు, సతీసహగమనము వంటి దురాచారాలను తొలగించడానికి కృషిచేసిన అభ్యుదయవాది బసవేశ్వరుడని తెలిపారు. సర్వసమానత్వమే విశ్వశాంతికి మూలమని మహాత్మ బసవేశ్వరులు ఉపదేశించారని, వేదాలలోని సారాంశాన్ని, ధర్మాలను ప్రవచనాల ద్వారా సాహిత్య రూపంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు పి మల్లయ్య, ఏఈఓ గంగ శ్రీనివాస్, వీరశైవ లింగాయత్ సమాజ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, నాగయ్య, శశికర్, అర్చకులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ- గజ్వేల్

విశ్వగురు మహాత్మ బసవేశ్వరుడి 891 వ జయంతి సందర్భంగా గజ్వేల్ వీర శైవ లింగయత్ సమాజ ఆధ్వర్యంలో గజ్వేల్‌లోని స్థానిక బసవేశ్వర విగ్రహానికి పూజలు నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ హైందవ మతంను సంస్కరించిన గొప్ప మానవతా వాది అని,వర్ణ వ్యవస్థను,కుల వ్యవస్థ ను,లింగ వివక్షత ను రూపు మాపడానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, నాయిని యాదగిరి,కౌన్సిలర్ సమీర్,మాజీ కౌన్సిలర్ చంద్ర బోస్, వీర శైవ లింగాయత్ సమాజ అధ్యక్షులు వీరేశం,ప్రధాన కార్యదర్శి సుంకరి బాల్ కుమార్, ఆకుల మల్లప్ప,జూకంటి ప్రభాకర్,కీల కుమార్ శ్యామ్,మధు మఠం శివకుమార్,మఠం నవీన్ కుమార్,రాజేందర్ కుమార్ రిమ్మనగూడ,మల్లిఖార్జున్ దాతర్ పల్లి,భాలకుమార్ అక్కరాం,బస్వరాజు మునిగడప, విజయ్ ప్రజ్ఞాపూర్ తదితరులు పాల్గొన్నారు

ఫార్మాసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

నవతెలంగాణ- గజ్వేల్



ఫార్మసీ రంగం రోజు రోజుకూ అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో ఫార్మసీ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కరణం నియోగ బ్రహ్మణ సంఘం తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు, గజ్వేల్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు బండారు రాం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ సమీపంలో ఉన్న సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఫార్మా రంగం ప్రపంచ దేశాలతో పోల్చితే అత్యంత మెరుగైన స్థానంలో ఉందని, రాష్ట్రంలో కూడా ఫార్మా సిటీ ఏర్పాటు చేస్తుండడంతో రాబోయే రోజుల్లో ఫార్మసీ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల సెక్రటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఎంతో ఉన్నత ఆశయంతో రిమ్మనగూడలో ఫార్మసీ కళాశాల ప్రారంభించడం ఈ ప్రాంత విద్యార్థులకు వరం లాంటిదన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించి వారిని ప్రోత్సహిస్తూ ఉండడంతో ఎంతో మంది విద్యార్థులు పలు కంపెనీలు, ఫార్మసీ వ్యాపారంలో నేడు ఉన్నత స్థానంలో నిలిచారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గ్రామీణ యువతీ యువకుల ప్రతిభ తక్కువేం కాదని నిరూపిస్తూ సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల క్యాంపస్ సెలక్షన్ లో ఉన్నత ఉద్యోగాలు పొందుతున్న తీరు చూస్తే నగర యువతతో తాము పోటీపడడం లో తాము తీసిపోమని నిరూపిస్తున్నారని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణిస్తూ వారి ప్రతిభను చాటుతున్నారన్నారు. కళాశాల సెక్రటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి కళాశాలలో అన్ని వసతులు కల్పించి కార్పొరేట్ విద్యకు ఏమాత్రం తీసిపోకుండా కళాశాలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. కళాశాలలో లాబ్‌లు, లైబ్రెరీ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలని కోరారు. గత సంవత్సరం జాతీయ స్థాయిలో జరిగిన పీ.జి ప్రవేశ పరీక్షల్లో 8 మంది విద్యార్థులకు మెరుగైన రాంకులు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమ అనంతరం గత నెలలో జరిగిన క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది డాక్టర్ శేష ఫణీంద్ర, డాక్టర్ రంగు నిర్మల, డాక్టర్ స్వాతి, సౌమ్య, సౌందర్య, పూజిత, ఈశ్వర్, భారతి, మజీద్, కృష్ణ, బి.అరుణ, రాజేశ్వరి, లుబ్నా, కే. అరుణ, ప్రవీణ్, కరుణాకర్, రజిత, లింగం, అనిల్ తదితరులు పాల్గొన్నారు

రిజర్వేషన్లు, రాజ్యాంగ పరిరక్షణకు ధర్మసమాజ్ పార్టీ కృషి

నవ తెలంగాణ- దుబ్బాక



రిజర్వేషన్లు,రాజ్యాంగ పరిరక్షణకు ధర్మసమాజ్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు అన్నారు.భారత రాజ్యాంగ ధర్మమే శిరోధార్యంగా బడుగు,బలహీన ,అగ్రకుల పేదల వైపు ఉండే ధర్మ సమాజ పార్టీ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్ ను మెదక్ ఎంపీగా గెలిపించాలని కోరారు.శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13 ,14 వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడారు.దేశంలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో అధర్మం వైపు ఉన్న బీజేపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్ లకు ధర్మం వైపు ఉన్న ధర్మసమాజ్ పార్టీకి మధ్యన యుద్ధం నడుస్తుందన్నారు.రాముడి పేరిట బీజేపీ,బంగారు తెలంగాణ పేరిట బీఆర్ఎస్, ఇందిరామరాజ్యం పేరిట కాంగ్రెస్ మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు ముందుకు వస్తున్నాయని మండిపడ్డారు.ఈ పార్టీల వల్ల బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతి చెందింది ఏ కోశానా కూడా లేదన్నారు.బడుగు,బలహీన,అగ్రవర్ణ పేదలు అభ్యున్నతి చెందాలంటే ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్‌ను చెప్పుల గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మంద జ్యోతి,జిల్లా నాయకురాలు వేముల వెంకట ప్రసన్న,దుబ్బాక మండల అధ్యక్షులు జోగు అనిల్,మండల ప్రధాన కార్యదర్శి చిట్టిపాక కనకరాజు,పలువురు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఎల్లం కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-తొగుట

మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మండలంలోని గోవర్ధన గిరి గ్రామ మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం ముది రాజ్ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధా రి లత నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు అక్కం స్వామి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, బుసా నిరంజన్ రెడ్డి, నియోజకవర్గం సోషల్ మీడి యా కోఆర్డినేటర్ ఉషయ్య గారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వరుడు అందరివాడు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



బసవేశ్వరుడు అందరివాడని.. కుల రహిత సమాజం కోసం కృషి చేసి మహనీయుడు బసవేశ్వరుడు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులో గల బసవేశ్వరుడి విగ్రహానికి మాజీ మంత్రి హరీశ్ రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం బసవేశ్వరుడి జయంతిని అధికారికంగా నిర్వహించారని.. అంతే కాకుండా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ మీద బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. సిద్దిపేటలో బసవేశ్వర భవన్ ఏర్పాటుకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వీర శైవ లింగాయత్ లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీకి సహకరించాలి

అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



నవ తెలంగాణ - సిద్దిపేట : న్యాయవాదులు ఈ పార్లమెంట్ ఎన్నికలలో నీలం మధు ముదిరాజ్ కు ఓటు వేసే గెలిపించాలని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శుక్రవారం బార్ అసోసియేషన్ లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని, మధు కూడా గెలిస్తే మీకు సహకరిస్తారని అన్నారు. అనంతరం కొంతమంది న్యాయవాదులు సాయిబాబా, చింతమడక కనకయ్య, కరీంలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సెక్రటరీ సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు జీవన్ రెడ్డి, సాయిబాబా, ఆత్మరాములు, కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్, బొమ్మల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగానికి రక్షణ

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్

'బీజేపీ బంధిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్ విడుదల



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కార్పొరేట్ శక్తులతో జతకట్టిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓడిస్తేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలమలని సీపీఐ(ఎం) ల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. మతోన్మాద కార్పొరేట్ విధానాల వల్ల బీజేపీ పట్ల దేశ వ్యాప్తంగా వ్యతిరేకత పెరిగిందన్నారు. నారాయణఖేడ్ స్థానిక కార్యాలయంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ముద్రించిన 'బీజేపీ బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' బుక్‌లెట్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ.. చేసిన అభివృద్ధి ఏం లేకనే మోడీ ప్రభుత్వం మతరాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు పెనుప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అండతో దేశ, విదేశీ బడా కార్పొరేట్లు లక్షల కోట్ల రూపాయలను కొల్లగొట్టారన్నారు. ప్రజాస్వామ్యం కల్గిన మన దేశంలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలన్నారు పీకల్లోతు అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ప్రవీణ్, దత్తు, విజయ్, అలిగే దాస్, గైని చంద్రశేఖర్, మేతరి భాస్కర్, శ్రీకాంత్, మచ్చందర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఝరాసంగం



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు రాక పెరుగుతుంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత రావు పాటిల్, ఎల్గోయి గ్రామ అధ్యక్షులు వీర్ శెట్టి పాటిల్, ఎంపిటిసి సంగీత గుండప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు అజీజ్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ అధిష్టానం మేరకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హఫీజ్, అంజద్, సాబేర్,నాగేష్ పాటిల్ పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ అబద్దపు మాటలను ప్రజలు నమ్మరు

నవతెలంగాణ-మర్కుక్



బిజెపి, కాంగ్రెస్ అబద్ధపు మాటలను ప్రజలు నమ్మొద్దని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు.శుక్రవారం మండలంలోని చేబర్తి, పాములపర్తి గ్రామాలలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంటు, నీళ్ళ కష్టాలు మొదలయ్యాయన్నారు .కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్,ఉపసర్పంచ్ స్వామి, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల బబ్బూరి రాందాస్ గౌడ్,రాంలుగౌడ్, జాలని బాలనర్సయ్య,గ్యారా మల్లేశం, భాస్కర్, తదితరులున్నారు.

కాంగ్రెస్, బీజేపీలను ఎన్నికల్లో తరిమికొట్టాలి

వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం

నవ తెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఎంపీ ఎన్నికల్లో తరిమికొట్టాలని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని మర్మముల గ్రామంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఎంపీ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఆమె తెలిపారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండగా పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె తెలిపారు. భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశంను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, కోఆప్షన్ మెంబర్ జిలాని,మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థి మధు విజయం ఖాయం

నవ తెలంగాణ- దుబ్బాక



కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయమైందని ఆ పార్టీ మున్సిపల్ యూత్ అధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. 100 రోజుల్లో ఐదు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కార్‌దేనన్నారు.శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి నీలం మధు ముదిరాజును భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డ్ అధ్యక్షుడు తుపాకీ స్వామి, సీనియర్ నాయకులు శివరాజమ్ గౌడ్, బత్తుల నాంపల్లి, కిషన్, జనగామ విజయ్ కుమార్, ముత్తి శశి కుమార్, ముత్తి మహేందర్, ఖాజీపురం బాబు, ఎడ్ల బాలరాజు, చిందాకి స్వామి, జనగామ ఎల్లం, ఎడ్ల చిన్నల్ల ఎల్లయ్య, గంటపోసు నరసయ్య, తలారి రవి పాల్గొన్నారు.

సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్

నవ తెలంగాణ - కొండపాక



ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా ప్రజలకు భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించమని తొగుట సీఐ లతీఫ్ తెలిపారు. శుక్రవారం కొండపాక , కుకునూర్ పల్లి మండల కేంద్రాలు లోని ప్రధాన రహదారుల గుండా పోలీస్ అధికారులు కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి ఎస్సై పి.శ్రీనివాస్, పోలీసు సిబ్బంది వెంకటేష్ గౌడ్, రవి ,సిఆర్పిఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్ : మర్కుక్ మండల కేంద్రానికి చెందిన ఇసకంటి మల్లయ్య (63) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల అనిల్, మోర్సు సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆచంగారి భాస్కర్ గద్దల సురేష్, తదితరులున్నారు

ప్రజా వ్యతిరేఖ విధానాలు అనుసరిస్తున్న బీజేపీని ఓడించాలి

భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి

సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల పిలుపు

నవతెలంగాణ-చేర్యాల



రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీని ఓడించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను గెలిపించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలో శుక్ర వారం ఆ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో గోపాలస్వామి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి కార్మికుల హక్కులను ధ్వంసం చేసి పెట్టుబడిదార్లకు లాభాలు చేకూర్చే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారని విమర్శించారు. సాగు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పోరెట్లకు అప్పగించే విధంగా చట్టాలను రూపొందించారని, స్వేచ్ఛా మార్కెట్ పేరుతో కనీస మద్దతు ధర కూడా ప్రకటించకుండా రైతును దోపిడీ చేసే విధానాలను తీసుకొస్తే దేశవ్యాప్తంగా ఉద్యమాలు సంవత్సరం పాటు చేసి ప్రజలు మోడీ మెడలు వంచారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారన్నారు.అనేక ఆంక్షలు విధిస్తూ కూలీలను ఉపాధికి దూరం చేసే విధానాలను అనుసరిస్తూ పేదల పొట్టలు కొడుతున్నారని అన్నారు. పేద ప్రజల పైన నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి మోయలేని భారాలు మోపుతున్న మతోన్మాద శక్తులను ఓడించాలని నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం ఉద్యమిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై కార్మికులు, రైతులు,పేదలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, సిఐటియు నాయకులు తాటికొండ రవి, కొండం సంజీవ్ పాల్గొన్నారు...

ఆకాశాన్ని తాకిన ఫార్మసీ ప్రజ్ఞా!

గ్రామీణ యువతీ కార్పొరేట్ వనితగా మారనున్న వైనం.

సురభీ కళాశాల ఫేర్వెల్ పార్టీలో అమ్మాయిల ఆనంద హేళ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్





కొత్త స్టూడెంట్స్ కేరింతలతో అమ్మాయిల ఆటపాటలతో సురభి దయాకర్ రావు ఫార్మసీ ప్రాంగణం దద్దరిల్లింది. శుక్రవారం2023 ఫేర్వెల్ పార్టీలో ఓల్డ్ స్టూడెంట్స్ ఆనంద భాష్పాలు కురిపించారు.2016 లో హైదరాబాద్ కు సమీపంలోని ప్రజ్ఞాపూర్ సమీపంలో వెలసిన సురభీ దయాకర రావు ఫార్మసీ కళాశాల. 2023 ఫేర్వెల్ పార్టీలో ఓల్డ్ స్టూడెంట్స్ ఆనంద భాష్పాలు...కొత్త స్టూడెంట్స్ కేరింతలతో అమ్మాయిల ఆటపాటలతో ఫార్మసీ ప్రాంగణం దద్దరిల్లింది...గ్రామీణ యువతీ యువకుల ప్రతిభ తక్కువేం కాదని నిరూపించారు. క్యాంపస్ సెలక్షన్‌లో ఉన్నత ఉద్యోగాలు పొందుతున్న తీరు చూస్తే నగర యువతతో తాము పోటీ పడుతున్నామని నిరూపించారు. ఫేర్వెల్ పార్టీలో ఈ కళాశాల లో 60 శాతం మించి అమ్మాయిలు ఉండడం చూసి ఆకాశంలో సగం మేమే అని సగర్వంగా చాటారు...ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వెంకటరమణఅధ్యక్షత వహించగా టికే ఎస్ బి ఎస్ స్టేట్ ప్రెసిడెంట్, స్థానిక లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ బండారు రాం ప్రసాద్ రావుముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రిన్సిపల్ శ్రీ వెంకట రమణ మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ ఫార్మసీ కళాశాలలో గత ఐదేళ్లగా మహిళ సంఖ్య అరవై శాతం దాటుంటుందన్నారు. వాళ్ళంతా ఆట పాటల్లోనే కాకుండా చదువులో కూడా అగ్రస్థానంలో వెలుగిందుతున్నరన్నారు. స్టేట్ లెవల్ వాలీబాల్ తో పాటు పుట్బాల్ లో ఈ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపుతున్నరన్నారు.ప్రతి ఏటా ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతూ పోతుందన్నారు.క్రమశిక్షణ, ఉత్తమ మైన టీచర్లు బోధన వల్ల ఈ ప్రాంతం లో కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తున్నాయన్నారు.విద్యార్థులు మరింత దీక్షతో చదివితే, సీనియర్ విద్యార్థుల లాగా కళాశాలకు మరింత పేరు తెచ్చిన వారు అవుతారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన బండారు రాం ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇంత మంది అమ్మాయికి ఫార్మసీ విద్యపై ఆసక్తి చూపడం సంతోదకరమన్నారు. ఈ ఏడేళ్ల కళాశాల చరిత్రలో దేశ విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకోవడం జరిగిందన్నారు. పేరుకు దగ్గట్టు గా ప్రజ్ఞా పూర్ పేరును నిలబెట్టారని కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తెస్తుండడం గ్రామ స్తుడుగా గర్వంగా ఉందన్నారు... మీరు ఎంత పెద్ద హెూదాకు ఎదిగినా విద్య నేర్పిన కళాశాల రుణాన్ని మరిచి పోవద్దన్నారు. పూర్వ ప్రధాని శ్రీ పీవీ అన్నట్లు ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డ గా గ్రామ రుణం మరవద్దన్నారు. ఆయన సూక్తిని గుర్తుచేస్తూ ఆయన విద్యార్థుల నుద్దేశించి హిత బోధ చేశారు.గుప్పిట్లో కదలాడుతున్న మీ ఫోన్ ను విజ్ఞానానికి ఉపయోగించుకొని తల్లి దండ్రులకు పేరు తేవాలన్నారు. నిత్య విద్యార్థిగా గురువుల పట్ల భక్తి శ్రద్ధలు చూపిస్తే భవిషత్ భారతం మీదేనన్నారు. ఆ కళాశాల స్థాపించిన శ్రీమతి వాణీ దేవీ, విద్య బోధిస్తున్న ఫ్యాకల్టీ కి, ప్రిన్సిపల్‌కు పేరు తెచ్చే విధంగా కొత్తగా ప్రవేశిస్తున్న విద్యార్థులు ప్రవర్తించాలన్నారు. ఇప్పటి వరకు విద్య నభ్య సించి వీడ్కోలు తీసుకుంటున్న విద్యార్థులు ఈ నాలుగేళ్ల మధుర స్మృతులను మరవకుండ ఉండాలన్నారు. అప్పుడప్పుడు కళాశాలకు వచ్చి గురుభక్తి ని చాటుకోవాలని కోరారు..ఈ ఫేర్వెల్ పార్టీలో విద్యార్థులతో పాటు విద్యార్థినులు పోటీ పడి కేరింతలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఈఓ వికాస్ రాజ్

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ ఇటీవలే శాసన సభ ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని సీఈఓ ప్రస్తావిస్తూ, ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలను మరింత మెరుగైన రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్లను వేరు చేస్తూ, సంబంధిత సెగ్మెంట్లకు పంపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి తడిసిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, విద్యుత్ వసతి, తాగు నీరు, టాయిలెట్, ఫ్యాన్లు, అందుబాటులో ఉన్న చోట కూలర్లు వంటి వసతులను కల్పించాలన్నారు. పోలింగ్ కు మరికొద్ది గంటల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, విలువైన వస్తువుల పంపిణీ వంటి వాటిపై గట్టి నిఘా పెట్టాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయించాలన్నారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తితే, ఈ.సీ మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ముగ్గురు చొప్పున ఇంజినీర్లు అందుబాటులో ఉంటారని, సెక్టోరల్ అధికారులు వారిని సంప్రదించేలా చూడాలన్నారు. నిర్దేశిత సమయానికి పోలింగ్ ప్రారంభం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ కొనసాగాలని సూచించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, అవాంఛనీయ ఘటనలు జరిగేందుకు ఆస్కారం ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో సమావేశం లో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజా రాణి సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల సారధి సీపీఎంను గెలిపించండి





నవతెలంగాణ-కొమురవెల్లి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్యా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రసులబాద్, గౌరయపల్లి, అయినాపూర్, తపస్ పల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గ వెనకబాటుకు కారణం ఎంపీలుగా గెలిచినా నాయకులు అభివృద్ధి చేయలేదన్నారు, అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయని నాయకులు మళ్ళీ గెలిస్తే ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశించారు. పార్లమెంట్లో భువనగిరి నియోజకవర్గం సమస్యల గురించి మాట్లాడని నాయకులకు ఎందుకు ఓట్లు వేయాలన్నారు. నిరంతరం పోరాడే సిపిఎంకు ఓట్లు వేస్తే పేదల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.ఉపాధి హామీ చట్టం ను నిర్వీర్యం చేయడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కలిసిన పాపాన పోలేదని ఓడిన వెంటనే ముసలి కన్నీరు కార్చుతూ బస్సు యాత్రకు బయలుదేరాడని ఎద్దేవా చేశారు. లేదన్నారు, మే 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి సిపిఎంను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తడూరి రవీందర్, అత్తిని శారదా, అయినాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి నర్సవ్వ, కర్రోళ్ల ఎల్లయ్య, కంకణాల చంద్రం, మలకని రాజు, గోపాలు, నరసింహులు, మల్కాని కనకయ్య, కిష్టయ్య ,పెద్ది ఎంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి డెంటిస్ట్ అరవింద్‌కు పిలుపు

- సౌత్‌ఆఫ్రికాలోని మెడికల్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా నుంచి అందిన లేఖ
- అభినందించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవ తెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ తెలంగాణా డెంటల్ ఆసుపత్రి డాక్టర్ అరవింద్‌కు మరోసారి అరుదైన గుర్తింపు లభించింది. సౌత్‌ఆఫ్రికాలోని స్కూల్ ఆఫ్ డెంటిస్ట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అండ్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అబ్రహంహెచ్ఎ మిటికె ఈమేరకు బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీకి సంబంధించిన ఫైనల్ పరీక్షలో ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ నిర్వహణకు డాక్టర్ అరవింద్‌కు ఆహ్వానం పంపింది. ఆ ఆహ్వానంలో ఈ నెల 13 నుంచి 17 వరకు ఫైనల్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. అందుకుగానూ డాక్టర్ ఎ. అరవింద్‌కుమార్ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా పాల్గొనడంతో పాటు, పరీక్షలకు సంబంధించి క్లీనికల్, ల్యాబ్స్ నిర్వహణ, మూల్యాంకనం కూడా నిర్వహించనున్నారు. ఐదు రోజుల పాటు హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ రువాండా డాక్టర్ అరవింద్‌కు వసతి, భోజనం సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నది. కాగా భారతదేశం తరపున డాక్టర్ అరవింద్‌కుమార్ పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ రువాండాకు వెళ్లడం పట్ల సిద్దిపేట వైద్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు, పలు సేవా కార్యక్రమాల్లో డాక్టర్ అరవింద్ సేవలు అందిస్తున్నారు. డాక్టర్ అరవింద్‌కుమార్ మాట్లాడుతూ సౌత్‌ఆఫ్రికాలోని మెడికల్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా డెంటిస్ట్ ఫైనల్ పరీక్షల్లో ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా ఆ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆహ్వానం పంపడం ఆనందంగా ఉందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు తనకు అభినందనలు తెలిపినట్లు తెలిపారు.

బీజేపీ వస్తే దేశాన్ని తాకట్టు పెడతారు

- కవిత కోసం కేసీఆర్ నాటకం
- రూ.2 లక్షల రుణమాఫీ సిద్ధం, హరీష్ రావు రాజీనామాకు సిద్ధమా?
- జిల్లా ఇన్చార్జి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



బిజెపి వస్తే దేశాన్ని తాకట్టు పెట్టుతారని ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి దేశాన్ని రక్షించుకోవాలని జిల్లా ఇన్చార్జి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు, నారాయణరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి, బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అమ్ముతూ ప్రజలకు నిత్యవసర సరుకులు పెంచి భారం మోపిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం భూములు అమ్ముతూ వందల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని ఇద్దరు ఒకటేనన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి అమ్ముకొని జైల్లో ఉన్న తన బిడ్డ కవిత విడిపించుకోవడానికి కేసీఆర్ నాటకం ఆడుతున్నారని ఉన్నారు. కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పేద ప్రజల భూములు గుంజుకొని కోట్ల రూపాయల సంపాదించుకున్నారన్నారు. ఎమ్మెల్సీగా ఉండి జిల్లాకు ఎన్ని కోట్ల రూపాయలు నిధులు తెచ్చారని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఎంపీగా సీట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాకకు ఏం చేశాడో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చిన ఐదు నెలలకే ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావడం ఖాయమని అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి నీలం మధు ముదిరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ పేదింటి బిడ్డను కష్టాలు తెలిసిన వాడిని ప్రజలకు ఎల్లవేళలా మీ ముందుండి ఆదుకుంటానని ఈ ఎన్నికలు పేదింటి బిడ్డకు ధనవంతునికి జరుగుతున్న యుద్ధమని మీ ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి నీలం మధు ముదిరాజును గెలిపించాలన్నారు. అనంతరం చింతమడక మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, నారాయణరావుపేట మాజీ సర్పంచ్ రంగా గౌడ్ మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ, మండల అధ్యక్షులు గరిపల్లి రాములు, బర్మ రామచంద్రం, అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య, బిట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఫిషర్మెంట్ సెక్రటరీ గౌటి బాబేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగన్న కరుణాకర్, ఓ బి సి మండల అధ్యక్షులు గరిపల్లి వెంకట్, నాయకులు మంద పాండు, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి రామస్వామి, కనకయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు..

గుండెపోటుతో రైతు మృతి

నవ తెలంగాణ-మిరుదొడ్డి



గుండెపోటుతో రైతు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నేరండ్ల యాద గౌడ్ (65) తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి పంట సాగు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో ఈ యాసంగి సీజన్ లో పండిన పంటను కోత కోసిన ధాన్యాన్ని గ్రామ శివారులో ప్రభుత్వ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి నాలుగు రోజుల క్రితం ధాన్యాన్ని తరలించాడు. కొనుగోలు ప్రక్రియ జాప్యం జరగడంతో పాటు ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. ఈ నేపథ్యంలో ధాన్యాన్ని ఆరబెడుతూ ఉన్నాడు. దీంతో వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థకు గురైనాడు. అస్వస్థత నుంచి కోలుకున్న ఆయన కొనుగోలు కేంద్రానికి తిరిగి వచ్చాడు. అరబెట్టిన ధాన్యాన్ని కుప్ప చేస్తున్న క్రమంలో కుప్పకూలి పడిపోయాడు. సమీప రైతులు నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. బాధ్యత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అలయన్స్ ఆధ్వర్యంలో అన్నదానము, మజ్జిగ వితరణ

నవ తెలంగాణ - సిద్దిపేట



అలయన్స్ జిల్లా గవర్నర్ చకిలము బాలచంద్రం ఆధ్వర్యంలో అక్షయ తృతీయ పర్వదిన సందర్భంగా పలుచోట్ల అన్నదానము, మజ్జిగ వితరణ చేశారు. మిత్ర క్లబ్ అధ్యక్షుడు గంగిశెట్టి కైలాసం, సభ్యుల సహకారంతో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అన్నదానం నిర్వహించారు. మాతృశ్రీ సభ్యులు, జిల్లా పిఆర్ఓ సుజాత ఆధ్వర్యంలో శుభోదయం స్కూల్ వద్ద, స్ఫూర్తిగా అధ్యక్షులు కొండూరు వెంకటేశము ఆధ్వర్యంలో భారత్ నగర్ లోని రమేష్ విగ్రహం వద్ద, ఝాన్సీ క్లబ్ అధ్యక్షులు యంసాని హైమావతి ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ, అన్నదానం, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత ,గందె పద్మ, ఉమా, సదాశివరెడ్డి, విజయ్ కుమార్, వీరేశం సువర్ణ, దీప్తి నాగరాజు, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, వనజ, ఈశ్వర్ చరణ్, అంతయ్య, శివకుమార్, కొండ వెంకటేశం, ధనుంజయ, రాజా శ్రీనివాస్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

పసుపు బియ్యంతో బసవేశ్వరుని భారీ చిత్రం

నవతెలంగాణ -గజ్వేల్

శివుడే సత్యం, శివుడే నిత్యం అని నమ్మిన బసవేశ్వరుని జయంతి పురస్కరించుకుని పసుపు బియ్యాన్ని ఉపయోగించి వినూతన ఆలోచనతో బసవేశ్వరుని భారీ చిత్రాన్ని అత్యంత అద్భుతంగా రూపొందించి శుక్రవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు పసుపు బియ్యంతో చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బసవేశ్వరుడు చిన్నతనం నుండి దైవ చింతన ఉండేదని. జంగముడిగా జన్మించిన ఆయన ఆది నుండి శివతత్వాన్ని తనలో జీర్ణింపజేసుకున్న మహనీయుడన్నాడు. గత 2సంవత్సరాల క్రితం బియ్యంతో, మరోసారి అవాలతోను చిత్రించానన్నాడు...



ఘనంగా డిగ్రీ కళాశాల 26వ వార్షికోత్సవం

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కళాశాల 26వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి కళాశాల సాధించిన విజయాలను, వార్షిక నివేదికను తెలియజేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే క్రమశిక్షణ కలిగి ఉండాలని, చదువుని కష్టపడి కాకుండా, ఇష్టంతో చదవితే అనుకున్న లక్ష్యం సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఐడి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్. ప్రసాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితం నడిచే దారి లాంటిదని , దారిలో అనేక అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు వెళ్ళాలని మన నడకను మనమే నడవాలని, ఈ ప్రక్రియలో గురువులు కేవలం మార్గదర్శకులు మాత్రమే అని, మన అభివృద్ధి మన చేతుల్లోనే ఉంటుందని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ విభాగ ప్రొఫెసర్ ఎ.వి రాజశేఖర్ మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని, సమయాన్ని వృధా చేయకుండా విజయం వైపుగా దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. మరో విశిష్ట అతిథిగా ప్రాంతీయ ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి.పి.డి.సి సభ్యులు లక్ష్మణ్, గోపాలరెడ్డి,



పద్మజ్యోతి, సుభాష్ చంద్రబోస్, నరేశ్ బాబు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ .గణపతి రావు , కళాశాల అధ్యాపకులు డా. రమేష్ బాబు, డా. భవాని, బాలరాజు, విజయభాస్కర్ రెడ్డి, రామచంద్రం, డా. పెద్దిరాజు, డా.కవిత, లక్ష్మీనరసయ్య, ఓం ప్రకాశ్, మార్కండేయ,విష్ణుమూర్తి, రాజు, కైలాష్, సాయి క్రిష్ణ, శివశంకర్, రాజశేఖర్, కమలాకర్, లావణ్య, పద్మ విద్యార్థులు, పుర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు


నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ మునీర్ బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కొంపెల్లి మైసయ్య ముదిరాజ్ సంఘం నాయకులు రాగుల పెద్దమ్మల రమేష్ కండక్టర్ రమేష్ పలువురు నాయకులు శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఈ మాజీ సర్పంచ్ కొంపెల్లి కరుణాకర్ జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు, కొత్త శ్రీనివాస్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు దండే వెంకటేష్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు పాషా, మైనార్టీ నాయకులు అజీజ్ ఆంజనేయులు గౌడ్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

నవతెలంగాణ-చేర్యాల



మహాత్మా బసవేశ్వర 891 జయంతి వేడుకలను వీరశైవ లింగాయత్ సమాజం అధ్వర్యంలో శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని సాయి బాబా దేవాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజం గౌరవ అధ్యక్షులు నడిపుడి మఠం భవానయ్యా మాట్లాడుతూ 12వ శతాబ్దంలో గొప్ప సంఘ సంస్కరణలు తీసుకొచ్చిన మహానుబావుడు బసవేశ్వరుడని,ఆయన బోధనలు నేటి యువత కు ఎంతో ఆదర్శమని అన్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సూరం సాయితేజస్వి, యం.సింధూజ అనే విద్యార్థినిలను సంఘం తరుపున సన్మానం చేసి షీల్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీర శైవ సమాజం చేర్యాల మండల అధ్యక్షులు బిజ్జ రాము,కార్యదర్శి కంది ప్రసాద్, సుబ్రమణ్యం, ఉమాపతి,మల్లేశం,సోమయ్య, వినోద్,రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ చేర్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం మారుస్తామని చెప్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. ప్రచారంలో సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర మైసగళ్ళ గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, భూమిగారి జనార్ధన్, కోరె శ్రీశైలం, ఎర్రోళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదనలో కొంతమేర సాయం

నవ తెలంగాణ- దుబ్బాక



సంపాదించిన దాంట్లో కొంతమేర నిరుపేదల కోసం సేవా,సహాయ కార్యక్రమాలు చేయడం తనకెంతో సంతృప్తిని కలిగిస్తుందని బీసీ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.మానవసేవే మాధవసేవగా భావించి గత కొన్నేళ్లుగా నిరుపేదలకు తోచినంతగా సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు.శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ 2 వ వార్డులో నిరుపేద కుటుంబాలైన తుడుం బాలవ్వ రాములు దంపతుల కుమార్తె రమ్య, అలాగే కొమ్ము లక్ష్మీ కాశయ్య దంపతుల కుమార్తె శిల్ప వివాహాలకు గాను పుస్తె,మట్టెలను అందజేయడం జరిగిందన్నారు. భగవంతుని కృపతో రాబోవు రోజుల్లో మరిన్ని సేవా, సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. మలేషియా శ్రీనివాస్, లింగం, కుక్కల రాజు, మధు, ఎల్లయ్యనరేష్, మల్లేష్, పలువురున్నారు.

వినోదన్న గళం తెలంగాణ రాష్ట్రానికి బలం

నవతెలంగాణ-బెజ్జంకి



పార్లమెంట్ లో వినోదన్న గళం తెలంగాణ రాష్ట్రానికి బలం చేకూర్చుతుందని. ప్రజలు ఎంపీగా బోయినిపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువజన నాయకులు బోనగిరి నవీన్ కుమార్,లింగాల శ్రీనివాస్,సంగెం రూపేష్,జంగిటి శంకర్,బోనగిరి కొత్త రాజ్ కుమార్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏల శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -సిద్దిపేట



సిద్దిపేట జిల్లా వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ ఏల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, టిపిసిసి సెక్రెటరీ గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు మంత్రి, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధులు. ఈ సందర్భంగా ఎల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతీ సంక్షేమ పథకాన్ని జిల్లా ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

మాదిగల ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు

నవ తెలంగాణ -గజ్వేల్




ఎమ్మార్పీఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్రాజుపల్లి , ప్రజ్ఞాపూర్ పట్టణాలలోని మాదిగ కాలనిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతీ కృష్ణ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగలు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వం లో ప్రధాని నరేంద్ర మోడీ గారు ఎస్సీ వర్గీకరణ కు పూర్తి మద్దతు తెలిపి,ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక కమిటీ వేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ కు పూర్తి స్థాయి లో చట్టబద్ధత కల్పిస్తారన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షు డు దేవులపల్లి మనోహర్ యాదవ్ ,బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్,బిజెపి నాయకులు కొలుపుల నరేందర్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్, రవి, కరణకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్

నవతెలంగాణ-గజ్వేల్



కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో 8వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కేసీఆర్‌తో పాటు హరీశ్ రావు ఎంతో కృషి చేశారని ఆయన ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

జిన్నారంలో బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంతో పాటు వివిధ గ్రామాల్లో బీజేపీ శ్రేణులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, కురుపల్ నర్సింగరావు, రాజిరెడ్డి, సుధాకర్ రమేష్ పలనాటి శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షుడు కొత్తకాపు జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



....

అద్దంకి దయాకర్‌ను విమర్శిస్తే సహించేది లేదు

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్.

నవ తెలంగాణ-రాయపోల్



రాజ్యాంగ రక్షకులకు రాజ్యాంగ వ్యతిరేకులకు మధ్య జరిగే ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని, కేవలం మతాన్ని రెచ్చగొట్టి శ్రీరాముడు పేరుతో ఓట్లు అడగడం నేరమని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మతాలు,కులాల మధ్య చిచ్చు పెట్టి రాజ్యమేలుతుందని ఇది రాజ్యాంగ ఉల్లంఘనతో పాటు ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్యా నేరమన్నారు. బిజెపి గుజరాత్ తో సహా ఆరు రాష్ట్రాలలో ఘోరంగా విఫలమైందని శవాన్ని కాల్చుకునే పరిస్థితి కూడా గుజరాత్ పేదలకు లేదన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీసి ప్రతి భారతీయుని ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోడీ మాట తప్పి సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని, దేశంలో పంట రుణమాఫీ చేయమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కోరగా పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ రుణమాఫీ చేయడం ద్వారా రైతులు సోమరిపోతులుగా మారుతారని ఎద్దేవ చేసి ప్రశ్నించిన%శీ%దుకు రాహుల్ గాంధీ పై కేసులు పెట్టారు. అలాంటి బిజెపి పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు.దేశంలో మతంతో పాటు హిందూ కులాల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని అమిత్ షా తో పాటు వివిధ బిజెపి నాయకులు రాజ్యాంగంపై తప్పుడు కూతలు కూస్తున్నారు.రిజర్వేషన్లు తొలగించడం రాజ్యాంగాన్ని మార్చడం లాంటి చర్యలకు పాల్పడితే బీజేపీని మార్చడం జరుగుతుందన్నారు. ఛాయివాలా బీసీ నాయకుడు అని చెప్పుకునే మోడీ సంపన్న వర్గాలను వదిలిపెట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల మార్పు, బిసిలకు చట్ట సభల్లో అవకాశం,జన గణన చేస్తామని ప్రకటన చేయాలన్నారు. బిజెపి మహిళలపై కూడా వివక్ష చూపుతుందని మణిపూర్ లో జరిగిన సంఘటన కళ్ళ ముందే ఉందన్నారు.నరేంద్ర మోడీ బీజేపీ నాయకులు సైతం 400 పార్లమెంట్ స్థానాలు గెలుపొందినట్లయితే రాజ్యాంగాన్ని మారుస్తానని చేసిన ప్రకటన వివాదంలో ఉందని, ఓటమి భయంతో అద్దంకి దయాకర్ అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తు పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం పోరాటం చేస్తున్న ప్రజా గొంతుక అద్దంకి దయాకర్ పై బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని మందుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలకతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని, దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని అలాంటి వారికి పట్టం కట్టి దేశాన్ని రక్షించుకుందాం అభివృద్ధి చేసుకుందాం ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

నీలం మధు గెలుపు ఎవరు ఆపలేరు

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ ముదిరాజ్

నవతెలంగాణ-రాయపోల్



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపును ఎవరు ఆపలేరని, భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంగరి దయాకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పార్టీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. నరేంద్ర మోడీ నల్లధనాన్ని వెనక్కి తెస్తానని బ్యాంకు దొంగలను విదేశాలకు తరలించాడు. ప్రతి వ్యక్తికి 15 లక్షల రూపాయలు ఖాతాలలో జమ చేస్తానని ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకుని వారి కుటుంబం మాత్రమే పదవులు, అధికారం, సంపద సృష్టించుకున్నారు. వారి పాలనకు చరమగీతం పాడి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు ప్రజాపాలన అందించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కూడా మెదక్ ఎంపీ అభ్యర్థి సర్పంచి స్థాయి నుంచి ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తూ పార్లమెంటులో అడుగుపెట్టడానికి ఎంపీగా గెలుపొందితే ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తాడని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిందని, అలాంటి బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించి బీసీ బిడ్డను చట్టసభలలోకి పంపించాలని, ప్రజలందరూ ఈ నెల 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నీలం మధు ముదిరాజ్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించండి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల భూములను గుంజుకోవడానికి బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడాన్ని నిరసిస్తూ లక్షలాదిమంది రైతులు ఢిల్లీ నగరం చుట్టుముడితే వెయ్యి మందికి పైగా చావుకు కారణమైన బిజెపికి ఎందుకు ఓటేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారని అన్నారు. కార్మికులకు ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా చట్టం తేవాలనుకున్న బిజెపి ఐదు కోట్ల మంది కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించినా పట్టించుకోని బిజెపిని అధికారం నుంచి తొలగించాలని కార్మికులు కంకణం గట్టుకున్నారని అన్నారు. అందువల్ల కార్మికులు, కర్షకులు పేద ప్రజలు బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇంతకాలం అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చినప్పుడే తెలంగాణ మీద అధికారం కోల్పోయిందని అన్నారు. తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పుచేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర సంపదను దోచుకొని దాచుకున్న బీఆర్ఎస్ నాయకులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

దేశ రక్షణ భద్రత కొరకు మైనార్టీల, పేద ప్రజల సంక్షేమం కొరకు ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి సీపీఐగా సంపూర్ణ మద్దతిస్తూ తమ కార్యకర్తలు అభ్యర్థి ని గెలిపించడం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని, ప్రజలంతా అర్థం చేసుకొని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజారెడ్డి కోరారు. ఈ ప్రచారంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, గుజ్జుక రమేష్, సిరిగిరి రాజు, రాసూరి శ్రీనివాస్, బైకని యాదయ్య, మనేపల్లి కిష్టయ్య, కొండ నాగరాజు, సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -నంగునూరు



బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ట్రస్టు ద్వార అందించబోయే సేవలను వివరిస్తూ మండలంలో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. శుక్రవారం నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారాన్ని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పరిశీలించారు. బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లారు. ఇంటింటా కారు గుర్తును గెలిపించాలని స్టిక్కర్లు అతికించారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో హమాలి కార్మికులతో మాట్లాడారు. రైతులను కలిసి మన వడ్లకు రూ.500 ల బోనస్ ఇస్తామని మోసం చేసిందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. సాయంత్రం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే మాజీ సీఎం కేసీఆర్ సమావేశానికి తరలించారు. తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ లు,సోసైటీ చైర్మన్ లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా నిలుద్దాం

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి కృషి చేసిన బీఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు అండగా నిలిచి ఇక్కడి నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని ఆశీర్వదించి సత్తా చాటుదామని ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ముదిరాజ్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజులు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా నిలవాలని తీర్మానించారు. పట్టిన చేపలను విక్రయించేందుకు వాహన సదుపాయాలు కల్పించి ప్రోత్సహించిన కేసీఆర్ ను మరిచిపోవద్దని హితవు పలికారు. మొదటగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిలు ముదిరాజ్ ముఖ్య నేతలతో వీడియో కాల్‌లో మాట్లాడడంతో పాటు ముదిరాజుల అభ్యున్నతికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నేతలు నర్సింలు, చంద్రం , అంజనేయులు , భాస్కర్, రమేష్ , బిక్షపతి పాల్గొన్నారు..

ఓటుతో బీజేపీ, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్

ఓటు ద్వారానే బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డిని గెలిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో ప్రజలు గుణపాఠం చెప్పాన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశ పాలన మొత్తం కార్పొరేట్ వ్యవస్థల చేతుల్లోకి పోవడం ఖాయన్నారు. పార్టీలు మారిన క్యాడర్ మాత్రం కేసీఆర్‌తోనే ఉన్నారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలందరూ కేసీఆర్ వైపే ఉన్నారని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ ప్రజాపాలనకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



నవ తెలంగాణ-రాయపోల్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఐదు నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిపాలన ప్రజల మన్ననలు పొందిందని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ నియంతృత్వ, అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా పాలనకు అధికారం ఇవ్వడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 కి రెండు లక్షల రైతు రుణమాఫీ కూడా చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడానికి ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.10 సంవత్సరాలు బీఆర్ఎస్ కి అధికారం ఇస్తే ప్రజలకు సుపరిపాలన అందిస్తే మీరు ప్రతిపక్షంలో ఎందుకు ఉండేవాళ్లు? అధికారంలోనే ఉండే వాళ్ళు కదా ? రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి నియంత పాలన కొనసాగించారు. కాబట్టే మిమ్మల్ని ఇంటికి పంపించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మీ అహంకారాన్ని తగ్గించుకుని ప్రజల పక్షాన నిలబడి ప్రజాసేవ చేసుకోవాలని హితవు పలికారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఐదు గ్యారంటీలు ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని ప్రజలు ఆలోచించి చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, నాయకులు రాజయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు....

పోలింగ్ స్టేషన్ల పాఠశాలలను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ- గజ్వేల్



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పాఠశాలలో ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్ నిర్వాణకు సంబంధించి ఏర్పాట్లను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముత్రాజ్పల్లి, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ తదితర గ్రామాల్లో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసే భవనాలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్లో కొచ్చే అధికార సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి అధికారులకు సూచన సలహాలు ఇచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గజ్వేల్, ప్రజ్ఞాపూర్, క్యాసారం, ముత్రాజ్ పల్లి, సంగుపల్లి, రాజిరెడ్డిపల్లి, మల్లన్న సాగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే స్థలాలను భవనాలను ఆయన పరిశీలించి పలు సూచన స్థలాలు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే స్థలాలను భవనాలను ఆయన పరిశీలించి పలు సూచన సలహాలు ఇచ్చారు.

బస్తి దవాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

నవ తెలంగాణ - సిద్దిపేట



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలోని బస్తి దవాఖాన ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య కార్యక్రమాల పనితీరును, ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలను, ఫార్మసీ స్టోర్లో మందులను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించాలని, ఓ పి సంఖ్యను పెంచాలని, ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్ లో మహిళలకు అన్ని రకాల పరీక్ష నిర్వహించి, అవసరం ఉన్నవారికి చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. రానున్న వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తల్లి బిడ్డల సంరక్షణ చర్యలు చేపట్టాలని, డ్రైడే శుక్రవారం రోజు మాత్రమే కాకుండా అన్ని రోజులు డ్రై డే గా పాటించాలని అన్నారు. జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల ద్వారా సేవలందించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ఎంట్రీస్ చేసుకోవాలని, టెలి మెడిసిన్ ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు కల్పించవచ్చని తెలిపారు. మనకిచ్చిన హెల్త్ ఇండికేటర్స్ టార్గెట్లను 100 శాతం పూర్తయ్య విధంగా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, ఆరోగ్య సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పకుండా పాటించాలని అన్నారు. సమయపాలన పాటించని వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వినోద్ బాబ్జీ, డాక్టర్ శ్రీనివాస్, వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు....

రఘునందన్ రావు విజయం ఖాయం



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్, బీఆర్ఎస్ తో ఒరిగేది ఏమీ లేదని బిజెపి నాయకులు, ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి రఘు నందన్ రావు, ఈవిఎం పై 3వ నెంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలి పించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కి పథకాల అమల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజ లు ఆలోచించి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్ని కల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కత్తుల రమేష్, భూత అధ్యక్షు లు కల్లేపు భాస్కర్, పంది నర్సింలు, ఇప్ప స్వామి, వడ్డే శేఖర్, పంది చంద్రం, ఓలపు రమేష్, తంబలి నరేష్, బి. కనకయ్య, కే. బిక్షపతి, ఒడ్డే కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కు ఓటుతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి నాయకులు కంకణాల నర్సింలు, కత్తుల రమేష్ అన్నారు. శుక్రవారం తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో ఉపాధి కూలీల పనిచేసే ప్రదేశంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రము పూర్తిగా అప్పుల పాలు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూత అధ్యక్షులు కలపు భాస్కర్, పంది నర్సింలు, ఇప్ప స్వామి, వడ్డే శేఖర్, పంది చంద్రం, పూలపు రమేష్, తంబలి నరేష్, బి కనకయ్య, కే బిక్షపతి, ఒట్టే కరుణాకర్ పాల్గొన్నారు.